# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 155, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 11 - ఆగష్టు - 2024


### వయనాడ్ లో భూమి లోంచి వింత శబ్దాలు...
## హడలిపోతున్న ప్రజలు




- ఇటీవల వయనాడ్ లో ప్రకృతి విలయం
- కొండచరియలు విరిగిపడిన ఘటనలో 413 మంది మృతి
- ఇంకా 152 మంది కోసం గాలింపు

ఢిల్లీ: కేరళలోని వయనాడ్ జిల్లాలో ఇటీవల సంభవించిన ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించింది.

### బంగ్లాలో మళ్లీ భగ్గుమన్న అల్లర్లు..
## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రాజీనామా

- ఏడాదిలోనే బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు
- తన పదవికి రాజీనామా చేస్తానని ఒబైదుల్ హసన్ వెల్లడి



ఢిల్లీ : బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు భగ్గుమన్నాయి. బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన

## క్వార్టర్ ఫైనల్లో భారత రెజ్లర్

- బౌట్‌లో బెర్నాడెట్‌పై 12-2తో రితికా పైచేయి సాధించింది
- ఒలింపిక్స్-2024లో మరో భారత రెజ్లర్ క్వార్టర్ ఫైనల



ఢిల్లీ: ప్యారిస్ ఒలింపిక్స్-2024లో మరో భారత రెజ్లర్ క్వార్టర్ ఫైనల్ చేరుకుంది. మహిళల 76 కేజీల విభాగంలో రౌండ్ ఆఫ్ 16(ప్రిక్వార్టర్స్)కు

### పాత మద్యం బ్రాండ్లు, ధరల పై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..!!

- మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది
- ధరలను తగ్గించేలా ప్రయత్నిస్తున్నామని ప్రభుత్వంలోని ముఖ్యులు



# తెలంగాణ రాష్ట్రం 'ది ఫ్యూచర్ స్టేట్'కు పర్యాయపదం

- కాలిఫోర్నియాలోని గూగుల్ ప్రధాన కార్యాలయానికి రేవంత్ రెడ్డి బృందం
- గూగుల్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చలు
- నిన్న సెమీకండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం
- తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' పిలుద్దామని పిలుపు




అమెరికా : అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బృందం కాలిఫోర్నియాలోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఇందులో మిగతా..2లో

### బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు...
## మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ
- భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రతను పర్యవేక్షించనున్న కమిటీ
- బంగ్లాదేశ్‌లో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు



ఢిల్లీ: బంగ్లా దేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడులు జరుగుతుండటంతో నరేంద్రమోదీ మిగతా..2లో

### ట్రైనీ డాక్టర్‌పై దారుణం..
### అవసరమైతే నిందితులను ఉరితీస్తాం



- ఆసుపత్రిలోనే వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి
- ఆపై హత్య చేయడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది
- పోలీసులు కూడా వారి డిమాండ్లను అంగీకరించారు
- తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల ప్రాంతంలో ఆసుపత్రిలోని సెమినార్ హాల్‌లో శవం

# తెలంగాణకు కొత్త ట్యాగ్ ఇచ్చిన సీఎం రేవంత్

- అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం
- తనకొచ్చిన ఆలోచనల్ని వెంటనే కార్యరూపం దాల్చేలా వ్యవహరిస్తున్న ఆయన వేగం
- బండి సామర్థ్యానికి తగ్గట్లు.. క్షణాల వ్యవధిలో వేగాన్ని పుంజుకుంటుంది
- "ఇప్పటి వరకు మేం న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం
- ఇప్పుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి..
- పదేళ్ల టార్గెట్ పెట్టుకొని పని చేస్తున్నారు.

సీఎం రేవంత్ మాటల్ని చూస్తే.. ఆయన అమెరికా పర్యటనలో ఆయనలో కొత్త ఆలోచనల్ని తీసుకొస్తున్నట్లుగా కనిపిస్తోంది. తనకొచ్చిన ఆలోచనల్ని వెంటనే కార్యరూపం దాల్చేలా వ్యవహరిస్తున్న ఆయన వేగం తెలంగాణకు మేలు చేస్తుందని చెప్పాలి. దీనికి సంబంధించి అంశాలు రేవంత్ మాటల్లో వినిపిస్తున్నాయి.

హైదరాబాద్ : తెలంగాణకు కొత్త ట్యాగ్ ఇచ్చిన సీఎం రేవంత్ ఎన్ని అదిరే ఫీచర్స్ ఉన్న అద్భుతమైన కారు అయినప్పటికి బండిని స్టార్ట్ చేసి నప్పుడు జీరోతోనే మొదలవుతుంది. బండి సామర్థ్యానికి తగ్గ ట్లు.. క్షణాల వ్యవధిలో



2లో

### వయనాడ్‌లో వారిని చూసి చలించిపోయిన ప్రధాని మోదీ...
### బెయిలీ వంతెనపై నడక




2లో

- సీఎం, కేంద్రమంత్రితో కలిసి పర్యటించిన ప్రధాని మోదీ
- జీవీహెచ్‌ఎస్ స్కూల్లో తలదాచుకున్న బాధిత విద్యార్థుల్ని చూసి చలించిన ప్రధాని
- సైన్యం నిర్మించిన 190 అడుగుల బెయిలీ వంతెనను సందర్శించిన ప్రధాని

# బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో రాష్ట్రానికి సంపద

- పవన్ కళ్యాణ్ వెలగపూడిలోని సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ పర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్ధార్ద లతో సమావేశం
- వరల్డ్ బ్యాంక్ అందిస్తున్న ఆర్థిక సాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సముద్ర వనరుల సమర్థ వినియోగం కోసం దృష్టి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీలో అడవులు, పర్యావరణ శాఖల మంత్రిగా అడవులను పరిరక్షించడానికి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతుగా కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి పర్యావరణ హాని లేకుండా ఆదాయ వనరులను సమకూర్చే ఆలోచనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా పవన్ కళ్యాణ్ సముద్ర వనరుల సమర్థ




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీలో అడవులు, పర్యావరణ శాఖల మంత్రిగా పర్యావరణ శాఖల మంత్రిగా అడవులను పరిరక్షించడానికి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతుగా కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి పర్యావరణ హాని లేకుండా ఆదాయ వనరులను సమకూర్చే ఆలోచనలు చేస్తున్నారు.



వివరాలు 2లో..

### కుక్కలు పీక్కుతిన్న ఘటనపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు



- రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరిగాయన్న హరీశ్ రావు
- ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శ
- వీధికుక్కల దాడులను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ

హైదరాబాద్: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నిన్న నాలుగు రోజుల పసికందును కుక్కలు పీక్కుతిన్న ఘటనపై సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మిగతా..2లో

### 12న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తా: బొత్స



- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది
- అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన
- జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ

విశాఖపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ

శుభోదయం
ఆదివారం - 11 - ఆగష్టు - 2024

## వయనాడ్ లో భూమి లోంచి వింత శబ్దాలు...

# హడలిపోతున్న ప్రజలు

మొదటి పేజీ తరువాయి

కొండచరియలు విరిగిపడిన ఘటనలో 413 మంది మరణించగా, ఇంకా 152 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. తాజాగా, వయనాడ్ ప్రాంతంలో భూమి లోంచి వింత శబ్దాలు వస్తున్నాయి. వయనాడ్, పాలక్కాడ్, కోజికోడ్ ప్రాంతాల్లో భూమి లోంచి విచిత్రమైన ధ్వనులు వస్తుండడంతో ప్రజలు హడలిపోతున్నారు. ఇప్పటికే కొండచరియలు విరిగిపడిన ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న ప్రజలు... భూమి లోంచి వస్తున్న ధ్వనులతో ఇంకేం విపత్తు సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఉదయం 10.30 సమయంలో భూమి లోంచి శబ్దాలు రావడంతో స్కూళ్లలోని విద్యార్థులు బయటికి పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇలాంటి శబ్దాలు రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. భూకంపం వస్తుందేమోనంటూ ప్రచారం మొదలైంది. అయితే, సెంటర్ ఫర్ సీస్మాలజీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, కేరళ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఈ శబ్దాల వల్ల ప్రమాదమేమీ లేదని, భూకంపం వస్తుందన్న భయాలు అవసరం లేదని స్పష్టం చేశాయి.

## బంగ్లాలో మళ్లీ భగ్గుమన్న అల్లర్లు..

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రాజీనామా

మొదటి పేజీ తరువాయి

బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని నిరసనలు డిమాండ్ చేశారు. సీజేఐతోపాటు ఇతర న్యాయమూర్తులు పదవి నుంచి దిగిపోవాలంటూ భారీ ఎత్తున విద్యార్థులు ఢాకాలోని కోర్టు వద్ద గుమిగూడి నిరసనలు చేశారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేశారు. వీటికి సీజేఐ అంగీకరించారు. తన పదవికి రాజీనామా చేస్తానని ఒబైదుల్ హసన్ వెల్లడించారు. కాగా ఒబైదుల్ హసన్ గత ఏడాదిలోనే బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు విధేయుడిగా ఉండేవారు. అయితే దేశంలో రిజర్వేషన్లపై నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే సీజేఐ కూడా దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. బంగ్లాలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతోన్న ఆందోళనలు ఇటీవల ఉద్రిక్తంగా మారాయి. గత ఆదివారం మరోసారి హింస చెలరేగి.. 100 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నిరసనల్లో ఇప్పటి వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్ సహా పలు దేశాలు తమ పౌరులకు సూచనలు చేశాయి. బంగ్లాదేశ్‌లో ఎవరూ పర్యటించవద్దని హెచ్చరించాయి. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు.

# క్వార్టర్ ఫైనల్లో భారత రెజ్లర్

మొదటి పేజీ తరువాయి

మహిళల 76 కేజీల విభాగంలో రౌండ్ ఆఫ్ 16(ప్రిక్వార్టర్స్)కు అర్హత సాధించిన రితికా హుడా.. హంగేరికి చెందిన బెర్నాడెట్ న్యాగీతో తలపడింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ బౌట్‌లో బెర్నాడెట్‌పై 12-2తో రితికా పైచేయి సాధించింది. ఈ క్రమంలో.. 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో రితికా హుడాను విజేతగా ప్రకటించారు. ఫలితంగా ఆమె క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. కాగా బౌట్ జరుగుతున్నపుడు ఇద్దరు రెజ్లర్ల మధ్య 10 పాయింట్ల తేడా వచ్చిన వెంటనే.. రిఫరీ బౌట్‌ను నిలిపి వేసి.. పది పాయింట్ల ఆధిక్యంలో ఉన్న రెజ్లర్‌ను 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో విజేతగా తేలుస్తారు. క్వార్టర్ ఫైనల్లో రితిక.. కిర్గిస్తాన్‌కు చెందిన ఐపెరి మెడిట్ కిజీతో తలపడనుంది. ఇప్పటికి ఆరు కాగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ కాంస్యం గెలిచిన విషయం తెలిసిందే. పురుషుల స్థానం 57 కేజీల విభాగంలో మూడోసాధించిన అమన్ భారత్ పతకాల సంఖ్యను ఆరుకు చేర్చాడు. ఇక మరో రెజ్లర్ వినేశ్ ఫొగట్ సైతం 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. అయితే, వెయింగ్ రోజున 100 గ్రాముల బరువు ఎక్కువ ఉందన్న కారణంగా స్వర్ణ పతక బౌట్‌లో పాల్గొనకుండా ఆమెపై అనర్హత వేటు పడింది. ఇదిలా ఉంటే.. ఇప్పటి వరకు భారత్‌కు ప్యారిస్‌లో ఐదు కాంస్యాలు(షూటింగ్‌లో మూడు, హాకీ ఒకటి, రెజ్లింగ్‌లో ఒకటి), ఒక రజతం(నీరజ్ చోప్రా- జావెలిన్ త్రో) వచ్చాయి.

# పాత మద్యం బ్రాండ్లు, ధరల పై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..!!

అమరావతి: ఏపీలో పాత మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్త ఎక్సైజ్ పాలసీ పైన కసరత్తు జరుగుతోంది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. ధరలను తగ్గించేలా ప్రయత్నిస్తున్నామని ప్రభుత్వంలోని ముఖ్యులు చెబుతున్నారు.గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

కొత్త పాలసీ :- ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్దం అవుతోంది. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. అలాగే మద్యం విషయంలో అక్రమాలకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది.


పాత మద్యం బ్రాండ్లు :- ఇప్పటి వరకూ గత ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా మద్యం దుకాణలను నిర్వహించేది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. నాణ్యమైన బ్రాండ్లు... ఇక ఏపీ ప్రభుత్వం తెచ్చే నూతన ఎక్సైజ్ విధానంలో ధరలు కూడా తగ్గించాలని నిర్ణయించింది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకునేలా పాలసీని రూపొందిస్తుంది.

దుకాణాల నిర్వహణ :- అన్ని నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటుంది. బ్రాంది, విస్కీ, బీరుల్లో గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. తక్కువ ధరకు మద్యం అమ్మకాలు చేయడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునేలా కొత్త ఎక్సైజ్ పాలసీలో కసరత్తును ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. గత అయిదేళ్ల కాలంలో అందుబాటులో లేకుండా పోయిన ప్రముఖ బ్రాండ్ల మద్యం ఏపీలో తిరిగి అందుబాటులోకి రానుంది.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు...

# మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



నరేంద్రమోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మైనార్టీలపై దాడుల ఘటన మీద భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను... సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రం ఐదుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనార్టీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీని నియమించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.బంగ్లాదేశ్ లోని భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రత, సౌకర్యాలకు సంబంధించి అక్కడి హోంమంత్రిత్వ శాఖ అధికారులతో ఈ కమిటీ చర్చలు జరుపుతుంది. ఈ కమిటీలో బీఎస్ఎఫ్ సౌత్ బెంగాల్ ఐజీ, బీఎస్ఎఫ్ త్రిపుర ఐజీ, ఇండియన్ ల్యాండ్ పోర్ట్స్ అథారిటీకి చెందిన ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సభ్యుడు, సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి మైనార్టీ వర్గాల భద్రత కోసం ఈ కమిటీని ఏర్పాటు చేశామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇస్లామిక్ ఛాందసవాదులు బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం మొదలైన దాడుల్లో ఇప్పటి వరకు వందలాది మంది మృతి చెందారు. దాడుల భయంతో హిందువులు సహా చాలా మైనార్టీ కుటుంబాలు మూకుమ్మడిగా వలస బాట పట్టాయి. వారు భారత్‌లోకి వచ్చేందుకు యత్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దులోని ఠాకూర్‌గావ్, పంచగఢ్ ప్రాంతాలకు వేలాదిమంది హిందువులు చేరుకున్నారు. పలుచోట్ల ఇళ్లు, దుకాణాలతో పాటు దేవాలయాల్లోని విలువైన వస్తువులను సైతం దుండగులు దోచుకువెళ్లినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.

# బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో రాష్ట్రానికి సంపద

మొదటి పేజీ తరువాయి

ఏపీలో అడవులు, పర్యావరణ శాఖల మంత్రిగా అడవులను పరిరక్షించడానికి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతుగా కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి పర్యావరణ హాని లేకుండా ఆదాయ వనరులను సమకూర్చే ఆలోచనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా పవన్ కళ్యాణ్ సముద్ర వనరుల సమర్థ వినియోగం, బ్లూ ఎకానమీ ప్రాజెక్టు అమలు

అంశంపైన ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ, సీనియర్ పర్యావరణ శాస్త్రవేత్తలతో చర్చించారు.

బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ పై చర్చించిన పవన్ కళ్యాణ్

సముద్ర వన రుల సమర్థ విని యోగం ద్వారా ఆర్థిక ప్రగతి సాధన కోసం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వనరులను పర్యావరణానికి హానికలగకుండా అందుకోగలిగిన బ్లూ ఎకానమీ గురించి చర్చించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెలగపూడిలోని సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ పర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్దార్ధ లతో సమావేశమై రాష్ట్రంలో సముద్రవనరుల సమర్థ వినియోగం, బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ అమలు అంశంపై చర్చించారు.




ఏపీలో బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ కు వరల్డ్ బ్యాంక్ సాయం కోరిన పవన్ కళ్యాణ్

ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఈ ప్రాజెక్ట్ అమలుకు వరల్డ్ బ్యాంక్ అందిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయాలను బ్యాంకు ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరించారు. అదే తరహాలో ఈ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు అనుకూలతలను ఆయన వారికి వివరించి వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

సానుకూలంగా స్పందించిన ప్రపంచ బ్యాంక్

ఇందుకు వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు సానుకూలంగా స్పం దించారు. ఈ సమాలోచన కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్ సంస్థ డైరక్టర్ డా.ఎంవి.రమణమూర్తి, శాస్త్రవేత్త అల్లూరి సత్యకిరణ్ రాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మెహన్ సగిలి పాల్గొన్నారు. బ్లూ ఎకానమీ అనేది సముద్ర మరియు సముద్ర తీర పర్యావరణ వ్యవస్థల ఆరోగ్యాన్ని కాపాడుతూ సముద్ర సంపదల అన్వేషణ, ఆర్థిక అభివృద్ధి మరియు రవాణా కోసం సముద్ర వనరుల స్థిరమైన వినియోగాన్ని సూచిస్తుంది.

బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ తో రాష్ట్రానికి సంపద

భారతదేశంలో బ్లూ ఎకానమీ వ్యవస్థ షిప్పింగ్ టూరిజం ఫిషరీస్ మరియు ఆఫ్ షోర్ ఆయిల్ మరియు గ్యాస్ అన్వేషణతో సహా అనేక రంగాలను కలిగి ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సముద్ర వనరుల సమర్థ వినియోగం కోసం దృష్టి సారించిన పవన్ కళ్యాణ్ ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చలు జరిపారు. ప్రపంచ బ్యాంకు ఏపీలో బ్లూ ఎకానమీకి ప్రాజెక్టుకు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించింది.

# తెలంగాణకు కొత్త ట్యాగ్ ఇచ్చిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ ఎన్ని అదిరే ఫీచర్స్ ఉన్న అద్భుతమైన కారు అయినప్పటికి బండిని స్టార్ట్ చేసి నప్పుడు జీరోతోనే మొదలవుతుంది. బండి సామర్థ్యానికి తగ్గ ట్లు.. క్షణాల వ్యవధిలో వేగాన్ని పుంజుకుంటుంది. అదిరే వాహనం బాగుంటేనే సరిపోదు. దాన్ని డ్రైవ్ చేసే డ్రైవర్ సామర్థ్యం కూడా అవసరమే. డెవలప్ మెంట్ లో దూసుకెళుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఇప్పుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి.. పదేళ్ల టార్గెట్ పెట్టుకొని పని చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ తన ఆశల్ని.. ఆకాంక్షల్ని షేర్ చేసుకుంటున్నారు. అదే సమయంలో పెద్ద ఎత్తున పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి తెలంగాణ రాష్ట్రానికి కొత్త లక్ష్యం గురించి చెప్పటమే కాదు.. సరికొత్త ట్యాగ్ లైన్ గురించి చెప్పుకొచ్చారు. ఆసక్తికరంగా మారిన ఈ అంశాలు ఇప్పుడు అందరిని ఆకర్షిస్తున్నాయి. సీఎం రేవంత్ మాటల్ని చూస్తే.. ఆయన అమెరికా పర్యటనలో ఆయనలో కొత్త ఆలోచనల్ని తీసుకొస్తున్నట్లుగా కనిపిస్తోంది. తనకొచ్చిన ఆలోచనల్ని వెంటనే కార్యరూపం దాల్చేలా వ్యవహరిస్తున్న ఆయన వేగం తెలంగాణకు మేలు చేస్తుందని చెప్పాలి.




దీనికి సంబంధించి అంశాలు రేవంత్ మాటల్లో వినిపిస్తున్నాయి. ఆయన ఏమన్నారంటే.. ""ఇప్పటి వరకు మేం న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్యాన్ని.. నినాదాన్ని ట్యాగ్ లైన్ గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్.. అని పిలుద్దాం..' అని సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ కొత్త లక్ష్యం గురించి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. "రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలి" అంటూ తన స్వప్నాన్ని ఆవిష్కరించారు. పలు రంగాలకు చెందిన ప్రముఖుల్ని కలుస్తున్న ఆయన ఇంకేం వ్యాఖ్యలు చేశారన్నది చూస్తే.. - ఇకపై మన తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దాం. - హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుంది. యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలి. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం. - ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాలుగో నగరంగా "ఫ్యూచర్ సిటీ"ని తయారు చేసుకుంటున్నాం. - హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది.

## 12న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తా: బొత్స

మొదటి పేజీ తరువాయి

జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. నియోజకవర్గాల వారీగా ఎంపీటీసీలు, జెడ్పీటీసీ కౌన్సిలర్లతో సమవేశమయ్యారు. నేటితో ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటి విడత ప్రచారం పూర్తి కానుంది. అభ్యర్థి ఎవరనేది కూటమి నేతలు తేల్చుకోలేకపోతున్నారు. అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన పడుతున్నారు. కార్పొరేటర్ల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, 12వ తేదీన నామినేషన్ వేస్తున్నానని.. ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీ తర్వాత తమ వ్యూహం ఏంటో మీకు అర్థమవుతుందని బొత్స అన్నారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ తమకు బలం ఉంది కాబట్టే పోటీ చేస్తున్నామని.. బొత్స గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలతో కూటమి నేతలు గెలవాలని చూస్తున్నారు. టీడీపీకి బలం లేకపోయినా.. బలం ఉందని ప్రచారం చేస్తున్నారు. వైస్రాయ్ కాలం నాటి రాజకీయాలు ఇప్పుడు చెల్లవు" అంటూ కన్నబాబు వ్యాఖ్యానించారు.

## తెలంగాణ రాష్ట్రం 'ది ఫ్యూచర్ స్టేట్'కు పర్యాయపదం

మొదటి పేజీ తరువాయి




తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నిన్న గూగుల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

సెమీ కండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం

హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను మార్చబోయే ఏఐ సిటీ, స్కిల్ యూనివర్సిటీ, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం 'ది ఫ్యూచర్ స్టేట్'కు పర్యాయపదంగా మారుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఇండియన్ కాన్సులేట్ జనరల్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ సంయుక్తంగా నిన్న ఏర్పాటు చేసిన సెమీ కండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో చేపడుతున్న కొత్త ప్రాజెక్టులను వివరించారు.మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి... అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు తాము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించామన్నారు. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నామన్నారు. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఔటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదమని, టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని, అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉందని గుర్తు చేశారు. భారత్‌లో రాష్ట్రాలకు ఇలాంటి ప్రత్యేక నినాదాలేమీ లేవన్నారు. ఇక నుంచి తెలంగాణ రాష్ట్రానికి అలాంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్‌గా పెట్టుకుందామన్నారు. ఇకపై తెలంగాణ రాష్ట్రానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నామని... తెలంగాణ 'ఫ్యూచర్ స్టేట్'గా పిలుద్దామని ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని... అందుకే అందరినీ తెలంగాణకు ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు.

## వయనాడ్‌లో వారిని చూసి చలించిపోయిన ప్రధాని మోదీ... బెయిలీ వంతెనపై నడక

ఢిల్లీ : వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో ప్రధాని నరేంద్రమోదీ శనివారం పర్యటించారు. ప్రధాని మోదీ వెంట కేరళ సీఎం పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి ఉన్నారు. పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులను పరామర్శించారు. ప్రధాని మోదీ కాల్‌పేటలో అడుగిడిన తర్వాత జీవీహెచ్ఎస్ స్కూల్‌లో తలదాచుకున్న బాధితులను కలుసుకున్నారు. వారిని చూసిన ప్రధాని భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటనలో ఎంతమంది పిల్లలు చనిపోయారని ఉద్వేగపూరిత గొంతుతో అడిగారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఈ స్కూల్ భవనం కూడా కూలిపోయింది. దెబ్బతిన్న పాఠశాల భవంతిని, అక్కడున్నవారిని చూసి చలించిపోయారు. బాధితుల పునరావాసం గురించి అడిగి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడిన సమయంలో జీవీహెచ్ఎస్ వెల్లర్మల స్కూల్లో 582 మంది విద్యార్థులు ఉండగా ఇందులో 27 మంది గల్లంతైనట్లుగా తెలుస్తోంది. ఈ పాఠశాలలో ప్రధాని మోదీ 15 నిమిషాల పాటు ఉన్నారు. కొత్త పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు.

**బెయిలీ వంతెనను సందర్శించిన మోదీ**

ప్రధాని మోదీ భారత సైన్యం నిర్మించిన 190 అడుగుల బెయిలీ వంతెనను సందర్శించారు. ఈ వంతెన గుండా నడిచి, రక్షణ అధికారులతో మాట్లాడారు. స్థానిక ఆసుపత్రిని సందర్శించి, బాధితులను పరామర్శించారు. అనంతరం కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, సీఎం పినరాయి విజయన్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## కుక్కలు పీక్కుతిన్న ఘటనపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి



నాలుగు రోజుల పసికందును కుక్కలు పీక్కుతిన్న ఘటనపై సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వరంగల్‌లో, అంతకుముందు నార్సింగిలో దివ్యాంగ చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేశాయని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి చనిపోయిందని వాపోయారు. 8 నెలల కాలంలో 343 కుక్కగాటు ఘటనలు జరిగాయన్నారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో చిన్నారులు మృతి చెందుతుంటే... ఇలాంటి హృదయవిధారక ఘటనలపై ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం అన్నారు. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడమనేది సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. కుక్క కాటు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడంతో పారిశుధ్య నిర్వహణ పడకేసిందన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైందన్నారు. మున్సిపలిటీల్లో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయిందన్నారు. అదే సమయంలో సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదని విమర్శించారు. దీంతో వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

# ట్రైనీ డాక్టర్‌పై దారుణం.. అవసరమైతే నిందితులను ఉరితీస్తాం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా ట్రెయినీ డాక్టర్ హత్యాచారం ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. ఆసుప్రతిలోనే వైద్య విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడటం, ఆపై హత్య చేయడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. మరోవైపు బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు ఆసుపత్రి ముందు నిరసనకు దిగారు. తాజాగా ట్రెయినీ డాక్టర్ మరణంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని, వైద్యుల నిరసనలకు తాను మద్దతిస్తున్నట్లు చెప్పారు. పోలీసులు కూడా వారి డిమాండ్లను అంగీకరించారని అన్నారు. అరెస్ట్ చేసిన నిందితులు ఆసుపత్రిలోనే పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఈ కేసులో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అవసరమైతే నిందితులను ఉరితీస్తారని అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును వేగంగా విచారించి, నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. అయితే నిరసన చేస్తున్న వారికి రాష్ట్ర పరిపాలనపై నమ్మకం లేదని భావిస్తే, వారు మరేదైనా దర్యాప్తు సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. దానితో తనకు ఎలాంటి సమస్యలేదన్నారు. ఈ కేసులో సరైన, సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని తాము కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అయితే డాక్టర్లు తమ నిరసనలను కొనసాగిస్తూనే రోగులకు చికిత్స అందించాలని సూచించారు. కాగా కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో 31 ఏళ్ల పోస్ట్-గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ హత్యకు గురైంది. శనివారం తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల ప్రాంతంలో ఆసుపత్రిలోని సెమినార్ హాల్‌లో శవమై కనిపించింది. అంతేగాక ఆమెను హత్య చేసే ముందు లైంగికదాడికి పాల్పడినట్లు తాజాగా పోస్టుమార్టంలో తేలింది. బాధితురాలి ముఖం,కుడి చేయి, మెడ, ఎడమకాలు,పెదవులు వంటి శరీర భాగాల మీద గాయాల గుర్తులు ఉన్నాయని, ఆమె కళ్లు, నోటి నుంచి, ప్రేవేటు భాగాల నుంచి రక్తస్రావం జరిగినట్లు వెల్లడైంది. ఈ మేరకు పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు కోల్‌కతా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారాంగా ఈ ఘోరానికి పాల్పడిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుడు ఆసుపత్రిలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగిగా, అతడికి హాస్పిటల్‌లోని పలు విభాగాల్లో ప్రవేశించేందుకు అనుమతి ఉన్నట్లు గుర్తించారు.

## మహాత్మ జ్యోతిబాపూలే
## గురుకుల పాఠశాలలో సరైన సదుపాయాలు కల్పించాలి




రామగుండం, (శుభోదయం న్యూస్) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి పాము కాటుతో మృతి పట్ల నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపెల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో గోదావరిఖని మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ కు వెళ్లి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పది రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మరణించడం మరో నలుగురు ఆస్పత్రి పాలుకావడం చాలా బాధా కరం. ఇలాంటి సంఘటనలు గోదావరిఖని ప్రాంతంలో



జరగకుండా జాగ్రత్తగా విహరించాలని ప్రిన్సిపాల్ గారిని కోరుతూ హాస్టల్ పరిసరా ప్రాంతంలో అశుభ్రత గా ఉందని శుభ్రత గా పాటిస్తూ పాములు విష కీటకాల కాటుకు గురికాకుండా చూసుకోవాలని అలాగే హాస్టల్లో మరుగుదొడ్లు నీటి,డార్మెంటరీలు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ సమస్యల పైన ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తామని జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్,జిల్లా లీగల్ అధ్యక్షులు నాముతాబాద్ కిరణ్ జి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకరాజు,జిల్లా కన్వీనర్ కడమండ శ్రీహరి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేయగండ్ల శీను,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కర్రావుల రామరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద క్రికెట్ క్రీడాకారుడుకి ఆర్థిక సహాయం




గోదావరి (శుభోదయం న్యూస్) : రామగుండం పట్టణ క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం.స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో రామగుండం పట్టణానికి చెందిన నిరుపేద క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్ కు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ క్రికెట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న షానవాజ్ హుస్సేన్ కు మొదటగా శాలువాతో సత్కరించి, అనంతరం క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుండి క్రీడలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు అతి కొద్ది మంది ఉన్నారని, షానవాజ్ హుస్సేన్ కు క్రికెట్ క్రీడలో మంచి నైపుణ్యం ఉన్నదని, కానీ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి రావడం జరిగిందని, అందుకు షానవాజ్ హుస్సేన్ ఉత్తమ క్రికెట్ ఆడటానికి అవసరమైన క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలకు అధిరోహించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు సంకె రాజు నేత, డాక్టర్ గూడ సాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో
## భాగంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పాలాభిషేకం



రామగుండం, (శుభోదయం న్యూస్) : స్థానిక 46 డివిజన్ కాకతీయ నగర్ లోని స్వతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీజేపీ స్టేట్ ఆదేశాలమేరకు "హర్ గర్ తిరంగా" స్వతంత్ర దినిత్సవాల కరిక్రమ్ లో భాగంగా స్వతంత్ర సమరయోధులు,శుభాష్ చంద్రబోస్ విగ్రహం నీ నీటి తో శుద్ధి చేసి, పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాల వేసి వారి యొక్క మరియు ఇతర స్వంత్ర సమరయోధులనుకూడా వారి బలిదానాలను,త్యాగాలను గుర్తు చేసుకకోవడం జరిగింది వారి జీవిత గాధలు రాబోయేతరాలకు స్ఫూర్తి దాయకం అని వారూ ఎలవేళల చిరస్మానియులు అని మాట్లడుతూ తెలియచేసారు స్టేట్ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కాసేపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమరపు లావణ్య,సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్,సుల్వ లక్ష్మీనారాయణ,శివరాం,మండలఅదేక్ష్యులు నవిన్ గౌడ్,సునీల్,మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్
### ఆలయంలో ప్రత్యేక పూజలు

పాపన్నపేట (శుభోదయం న్యూస్): శ్రావణమాసం సందర్భంగా కుర్తివాడ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి





వారిని దర్శించుకున్నారు. అర్చకులు రమేష్ శర్మ,బస్వాలింగప్ప ప్రత్యక పూజలు చేశారు. భక్తులు తమ మొక్కలు చెల్లించారు. చల్లంగా చూడు స్వామి అని వేడుకున్నారు.

# నా భర్తను నాకు అప్పగించండి
### పెళ్లయిన 6 నెలలకి ఎడబాటు
### అదనపు కట్నం కోసం ఫోన్లో బెదిరింపులు




ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : : పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలకి పరారీలో ఉంటూ అదనపు కట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ... మాది కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు కూతురును. నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్ తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపు కట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా అధికారులు స్పందించి నా భర్తను నాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ కుల హెూదా ఇవ్వాలి
### కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ- ఆధ్వర్యంలో
### కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్థనతో నిరసన



ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : ఖమ్మం నగరంలో శనివారం కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్థనతో నిరసన తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ పాల్గొని మాట్లాడారు . దళిత క్రైస్తవులకు షెడ్యుల్డ్ (%వాజ%) ఎస్సీ కులాల హెూదా ఇవ్వాలని కోరారు . దళితులు సిక్కు , జైన , బౌద్ధ మతం తీసుకున్న వారికి ఎస్సీ హూదా ఉందని 1950 రాష్ట్రపతి పేరా 3 ఉత్తర్వు ద్వారా క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సి హేరీదా లేదని అనడం ద్వారా రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛ హక్కులకు భంగం



కలుగుతుందని అన్నారు .74 సంవత్సరాల మత స్వేచ్ఛ హక్కు ఈ వివక్షత రద్దు పరచాలని , దళితులు ఏ మతంలో ఉన్న వారిని ఇంకా అంటరాని వారిగా ఊరికి దూరంగా ఉంచడం అలాగే విద్యా , వైద్య , సామాజిక , సమానత్వం లేక అణచివేతకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు . కావున ఈ పార్లమెంట్ సమావేశాలలోనే దళిత క్రైస్తవ బిల్లును ప్రవేశపెట్టాలి . జస్టిస్ రంగనాథ్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలి . భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే రాష్ట్రపతి ఉత్తర్వుల 1950 లోని పేరా 3నీ తొలగించాలి . దళిత క్రైస్తవులకు , ముస్లింలకు షెడ్యూల్ కులాల ఎస్సీ హెరీదా కల్పించాలని కోరారు . మాది న్యాయబద్ధమైన పోరాటమని అందరూ సహకరించాలని అన్నారు . భారతదేశంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఉంటుందని మేము భావిస్తున్నాము అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం కేథలిక్ మేత్రాసన బిషప్ సగిలి ప్రకాష్ , ఎస్సీ బీసీ లేటీ కమిషన్ ఫాదర్ శభాష్టియన్ , ఫాదర్ ఎం.రాజు , ముత్తమాల ప్రసాదు , కొమ్ము ప్రసాద్ , రెవరెండ్ ఫాదర్ తప్పెట శౌరి , రెవరెండ్ ఫాదర్ బత్తుల జయరాజు , రెవరెండ్ సిస్టర్ సుందరి , శ్రీమతి పిల్లి సుందరి మరియు మత గురువులు అనేకమంది ఫాదర్లు , సిస్టర్లు , క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10.30గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం పూసుగూడెంలో, కమలాపురంలో సీతారామ ప్రాజెక్టు 2వ, 3వ పంపు హౌజ్ ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి వైరా పర్యటన సందర్భంగా సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్ల వివరాలను ప్రెస్ మీట్ ద్వారా మీడియాకు వెల్లడిస్తారని తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి సాయంత్రం నాలుగు గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు హెడ్ మాస్టర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. అనంతరం కూసుమంచి, ఖమ్మంలో పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గురు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



ఎల్లారెడ్డి(శుభోదయం న్యూస్ ): మండలంలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మామిడి చిరంజీవులు తన భార్యతో పాటుగా పొలానికి వెళ్లి పంటకు మందు చల్లుతుండగా దాహం వేయడంతో బోర్ వేసి నీరు తాగుదము అనుకొని బోర్ వద్దకు వెళ్లి చూడగా అందులో స్టార్టర్ బాక్స్ పాడవడంతో దాన్ని సరి చేయడానికి తన పొలం పక్కన వున్న ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేద్దామని ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి ట్రాన్స్ఫార్మర్ హేండిల్ పట్టుకొని ఆఫ్ చేస్తుండగా ఒక్కసారిగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో చిరంజీవిలు అక్కడికక్కడే మృతి చెందినాడు. ఇట్టి విషయమై చిరంజీవి భార్య ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అనీ పోలీసులు తెలిపినారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా
## హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి
### అఖిల భారతీయ కథాన్ మజ్దూర్
### సంఘ్ బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజారెడ్డి



గోదావరి (శుభోదయం న్యూస్) : తేది 09.08.2024న రాంచిలో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎబికెయంస్- బిఎంఎస్ తరపున పులి రాజారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతు బొగ్గ గనులలో వివిధ డిపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లింపు, విషయములో ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ తేదీ 09.08. 2024న సీసీఎల్ లోని రాంచీలో జరిగింది సిఐఎల్ యాజమాన్యం మరియు %దీమీా,ఎమీా, ాూఖజ,జఖ% ప్రతినిధులు హాజరైనారు రాంచిలోని ఆరుగడ్డ ప్రాంతంలోని వివిధ డిపార్ట్ మెంట్ లలో కార్మికులను ప్రతినిధి బృందం సంప్రదించి ముఖ్యంగా



సంప్రదించి, కనీస వేతనాలు అమలు మరియు సామాజిక భద్రత ఇతర విషయాలపై తెలుసుకున్నారు తదానంతరం జరిగిన సమావేశం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు హై పవర్ కమిటీ వేతనాల ప్రకారం చెల్లించాలని సామాజిక భద్రత సీఎంపిఎస్, ఈఎస్ఐ, పిఎల్ఆర్ఎస్, పిహెచ్ డి ప్లే డే మరియు పర్మినెంట్ కార్మికులకు అమలు చేసిన విధంగా మౌలిక సదుపాయాలు అమలు చేయాలని బిఎంఎస్ ప్రతినిధి పులి రాజారెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేసినారు, బొగ్గు గనులకు చెందిన అన్ని ప్రాంతాల కార్మికులకు ఒకే రకమైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసినారు ఈ సమావేశంలో సిసిఎల్ డైరెక్టర్ (పి), మహానది కోల్ ఫీల్డ్ డైరెక్టర్( పి) యాజమాన్యం తరపున ప్రతినిధులుగా పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలిపినారు.

## రామగుండం ఎస్సీ సాంఘిక గురుకుల పాఠశాల పేరెంట్స్
## కమిటీ చైర్మన్ గా కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్ గా బి. క్రాంతి





రామగుండం, (శుభోదయం న్యూస్) : రామగుండం ఎస్సీ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండవ శనివారం సందర్భంగా పేరంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాత పేరంట్స్ కమిటీ కాలపరిమితి ముగియడంతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో చైర్మన్‌గా కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్‌గా బి.క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా మురళీధర్, జాయింట్ సెక్రటరీగా స్వాతి, సెక్రటరీ రొడ్డ రాజేశ్వర్ రావు, ట్రెజరర్‌గా సంకె సతీష్, అడ్వైజరీ మెంబర్లుగా తిరుమల, పల్లె శ్రీనివాస్, శంకర్, దుబ్బయ్య, మంగ, యమున, కార్యవర్గ సభ్యులుగా ఎన్.శివకుమార్, పి.శ్రీనివాస్, మౌనిక, సువర్ణ తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పేరంట్స్ కమిటీకి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పేరంట్స్ కమిటీ నాయకులు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, టీచర్స్‌ను కలిశారు.

## ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి



రామగుండం, (శుభోదయం న్యూస్) : సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గోదావరి ఖనిలో జి.ఎ. గార్డెన్,పవర్ హౌస్ కాలనీ లోఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయి ఎనాయి. సందర్భంగా క్లాసులకు ముందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ మహేశ్వరి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాకయ్య క్లాసులను ప్రారంభించారు అనంతరం ఈ క్లాసులకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లిల్లల బాలకృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు టి. సాగర్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో వీరికి సరైన రోడ్లు తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేక,వర్షాలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి రోడ్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈమధ్య కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలకు ఇండ్ల కేటాయింపుకు బడ్జెట్లో నిధులేమీ లేవని పేదలని మోడీ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అదేవిధంగా నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా పట్టాలు ఇవ్వాలని అన్నారు. లేని పక్షంలో పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి.ఏ.మహేశ్వరి, ఏం. రామాచారి. లతో పాటు భాగ్య,అనూష, సృజన, భవాని,బండ్ర మహేశ్వరి, జమున, వాణి, శివకుమార్, సతీష్, బాలకృష్ణ, క్రాంతి మరియు పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల, జిల్లాల నుంచి గుడిసె వాసులు పాల్గొన్నారు.


## ఆనం ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని శనివారం ఉదయం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆనం రామనారాయణ రెడ్డి రోడ్లు, భవనాలు శాఖ మంత్రివర్యులుగా, పర్యాటక శాఖ మంత్రివర్యులుగా, ఆర్థిక శాఖ మంత్రివర్యులుగా రాష్ట్రానికి విశిష్ట సేవలందించారని, రాష్ట్ర విభజన తరువాత దేవాదాయ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టారని, నెల్లూరు జిల్లాలో క్రియాశీలక రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మకుటం లేని మహారాజు ఆనం రామనారాయణ రెడ్డి అని దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు.

## వెండి కిరీటం చెవి దిద్దులు ఇచ్చిన దాతలను సన్మానిస్తున్న ధర్మకర్త సూర్యనారాయణ

### స్వామివారికి వెండి కిరీటం చెవి దిద్దులు బహుకరించిన కొండేటి బ్రదర్స్




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన వరికుంటపాడులో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని మూలవిరాట్ కు పామూరు వాస్తవ్యులు కీర్తిశేషులు కొండేటి వెంకటసుబ్బయ్య, ధర్మపత్ని అమ్మన్ని కుమారులు వెంకట సురేష్ లక్ష్మీ ప్రసన్న దంపతులు, వెంకట రమేష్, సుభాషిని దంపతులు, వెంకట భావన, వెంకట సాయి చరణ్




దాతృత్వంతో స్వామివారికి వెండి కిరీటం వెండి చెవి దిద్దులను స్వామివారికి బహుకరించారు. మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కిరీటాన్ని చెవిదిద్దులను ఆలయ అర్చకులు ప్రతిష్టించారు. అనంతరం దాతలను శాలువా పూలమాల శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ సన్మానించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ పామూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు వారి మిత్రుల సహాయ సహకారాలతో ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వారిని కూడా ఆలయ ధర్మకర్త సూర్యనారాయణ శాలువా వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో సన్మానించారు.

## శ్రీనివాసుని కరుణా కటాక్షాలు భక్తులపై మెండుగా కురవాలి

### యారవ శ్రీనివాసులు ప్రముఖ పారిశ్రామికవేత్త



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఏడుకొండల వెంకటేశ్వరుని కరుణ కటాక్షాలు భక్తులపై మెండుగా కురిసి ప్రజలంతా పాడిపంటలతో పశుపక్షాదులతో సంతోషకరమైన జీవితాన్ని ప్రసాదించాలని



శ్రీనివాసున్ని కోరుకున్నట్లు టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు అన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వరికుంటపాడు వద్ద ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం మహా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

### భక్తులకు అన్నప్రసాద వితరణ గావించిన యారవ శ్రీను



శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యారవ శ్రీను ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద సౌకర్యం కల్పించారు. అనంతరం ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ యారవ శ్రీనును శాలువాతో పూలదండతో ఘనంగా సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, పిడుగు శ్రీనివాసులు, మెంటా నరసింహారావు, షేక్ నాయబ్ రసూల్, కావేరి రసూల్, షేక్ చిన్న హజరత్, వెంగల్ శెట్టి బాబురావు, గుత్తి రాజా, ఎన్ సాంబయ్య, గద్దె సుధాకర్, గద్దె శేషు, మితికాల నారాయణ, శేషం మోషే, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిస్కమ్ అధికారులతో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి సమీక్షా సమావేశం



తాడిపత్రి, (శుభోదయం న్యూస్):పట్టణంలోని జెసి స్వగృహం నందు నియోజకవర్గంలోని తాడిపత్రి పట్టణం, తాడిపత్రి రూరల్, యాడికి,పెద్ద వడుగూరు,పెద్ద పప్పూరు మండలాలలో విద్యుత్ సరఫరా పై అధికారులతో సమీక్షించారు.ముఖ్యంగా రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరా ఖచ్చితంగా జరగాలని అధికారులను ఆదేశించారు.పట్టణం మరియు మండల కేంద్రాలలో విద్యుత్తు సరఫరా కోతలు లేకుండా చూడాలని కోరారు.విద్యుత్ కోతల వల్ల చేనేతలకు ఇబ్బందులు ఏర్పడ కూడదని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో గుత్తి డిఈ రాజశేఖర్, తాడిపత్రి ఎడి రఘు, తాడిపత్రి రూరల్ ఎడి వసంత కుమార్ , తాడిపత్రి పట్టణ ఎఈ ఉదయ్ భాస్కర్, వీరాంజనేయ రెడ్డి, గ్రామీణ ఎఈ సుదర్శన్ రెడ్డి, యాడికి ఎఈ రాజారావు, పెద్ద వడుగూరు ఎఈ మధు సూధన్ మరియు ఇతర అధికారులు శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు.

## పెద్ద పేట సంజీవరాయ స్వామి ప్రత్యేక పూజలు



యాడికి, (శుభోదయం న్యూస్):మండలంలోని పెద్ద పేట గ్రామంలో శ్రావణ మాస మొదటి శనివారం శుక్ల షష్టి పురస్కరించుకొని పెద్దపేట సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. సంజీవరాయ స్వామికి శ్రావణ మాస శనివారం సందర్భంగా ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రుద్రమ నాయుడు, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

### కోచింగ్ తీసుకుంటూ 5 బ్యాంకు ఉద్యోగాలు సాధించిన జయకృష్ణ



చేనేత మగ్గం నేస్తున్న పూజారి తిరుపతయ్య



పూజారి జయకృష్ణ

యాడికి, (శుభోదయం న్యూస్):పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వెనకనున్న పూజారి తిరుపతయ్య చేనేత మగ్గం నేస్తూ తన రెండవ కుమారుడు పూజారి జయకృష్ణను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు యాడికి ప్రభుత్వ స్కూల్లో చదివించారు. 2012-2013 బ్యాచ్ జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి పరీక్షల్లో మండలంలోనే ద్వితీయ స్థానం సాధించాడు.తర్వాత ఆర్జిటి లో సీటు రావడంతో ఇంటర్,డిగ్రీ పూర్తి చేసుకొని అనంతపురంలోని శ్రీధర్స్ బ్యాంకు కోచింగ్ సెంటర్, మరియు నంద్యాలలోని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని వివిధ బ్యాంకుల్లో 5 ఉద్యోగాలు సాధించాడు. 2022 వ సంవత్సరంలో (1). సౌత్ ఇండియన్ బ్యాంక్ హైదరాబాదులో (2). 2024 సంవత్సరంలో కర్ణాటక గ్రామీణ బ్యాంకు కర్ణాటకలో (3).కెనరా బ్యాంకు కర్ణాటకలో (4). ఎస్బిఐ బ్యాంకులో కర్ణాటకలో మరియు ప్రస్తుతం (5).రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియలో అసిస్టెంట్ ఉద్యోగం సాధించినందుకు పూజారి జయకృష్ణ కి మండలంలోని ఏపీ చేనేత కార్మిక సంఘం తరపున అభినందనలు తెలియజేశారు.

## కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాలపై కొత్త కమిషనర్ కొరడా



మైలవరం (శుభోదయం న్యూస్): అక్రమార్కులకు కొమ్ము కాస్తూ కనీసం నోటీసులు జారి చేయలేని స్థితిలో బదిలీ అయిన నాటి బూతుల కమిషనర్.కొత్త కమిషనర్ దూకుడు తో అక్రమార్కుల ఆటలకు చెల్లు చీటీ. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం రహదారికి అనుకుని ఉన్న వెంచర్ ఆక్రమణల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన బాధ్యతలు నిర్వర్తించడం లో దూకుడుగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారం పై ఫోకస్ పెట్టిన కొత్త కమిషనర్ అదే క్రమం లో అక్రమార్కుల పై కొరడా ఝులిపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు యధేచ్ఛగా జరిగాయి. ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఇదే అంశం పై అనేక సార్లు వార్తా కథనలు ఇచ్చినప్పటికీ బదిలీ అయిన కమీషనర్ కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదు. అక్రమార్కులకు కొమ్ము కాస్తూ లక్షల్లో దండుకున్నారు అనే ఆరోపణలు కూడా వచ్చాయి. గత కమిషనర్ పాలనలో కొండపల్లి మున్సిపాలిటీ పాలనా వ్యవస్థ అస్తవ్యస్తం చేశారు. పారిశుధ్యం పడకేసింది. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నది. మురుగు నీటి నిల్వల తో ప్రజలు రోగాల బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో అసమర్థ కమిషనర్ బదిలీ కావడం తో కొండపల్లి మున్సిపాలిటీ కి పట్టిన దరిద్రం వదిలినట్లు అయింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన మకిలి పట్టిన మున్సిపల్ వ్యవస్థ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. పారిశుధ్యం , అభివృద్ధి పనుల తో పాటు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే పనిలో నిమగ్నమయ్యారు. అక్రమ కట్టడాలను నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నిబంధనలను విరుద్ధంగా నిర్మించిన కట్టడాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు అందరితో సమావేశం కానున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. ఇబ్రహీంపట్నంలో పవిత్ర సంగమం రహదారికి అనుకుని ఉన్న ఒక వెంచర్ భూములు కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు నేపథ్యంలో వాటిపైన కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందనేది స్పష్టమవుతుంది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం పంచాయితీలకు నిధులు

### పెంపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించండి పవన్ కళ్యాణ్



అమరావతి(శుభోదయం న్యూస్ )స్టేట్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో ఆగస్ట్ 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం కోసం రాష్ట్రంలో ఉన్న ప్రతీ గ్రామ పంచాయతీల కు నిధులు పెంచుతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇందులో భాగంగా మైనర్ పంచాయితీలకు 100 రూపాయలు నుండి 10 వేలు, మేజర్ పంచాయితీలకు 250 నుంచి 25 వేల రూపాయలకు పెంచారు. ఇప్పుడు ఇచ్చినట్లే గణతంత్ర దినోత్సవ వేడుకలకూ ఇదే విధంగా నిధులు ఇస్తానని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇందులో భాగంగా స్కూల్లో స్వతంత్ర సమరయోధులకు సత్కరించాలని అలాగే విద్యార్థులకు క్రీడలతో పాటుగా క్విజ్, వ్యాసరచన పోటీలు, డిబేట్స్ తదితర పోటీలు నిర్వహించాలని ఆదేశించారు.

## గురునానక్ కాలనీ, పటమట క్షేత్ర స్థాయిలో పరిశీలించిన విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ (శుభోదయం న్యూస్ )ఈస్ట్ రిపోర్టర్ : నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలో ఉన్న గురునానక్ కాలనీ లోని ఫన్ టైమ్స్ క్లబ్, పటమట లోని ఖన్నా నగర్, ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫన్ టైంస్ క్లబ్ పర్యటించి, ఎక్కడన్నా చిన్నారులతో సంభాషించారు, వారు ఆడుతున్న ఆటల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. అక్కడున్న వారితో మాట్లాడి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లోని ఖన్నా నగర్ ప్రాంతం పర్యటించారు, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించాలని అన్నారు. ఖాళీ ప్రదేశాల యజమానులు తమ తమ ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, ప్రజలకు ఎటువంటి సౌకర్యము కలగకుండా వర్షపు నీటి నిలువల దోమలు పేర్కొన్న చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలు విజయవాడ దగ్గర పాలిక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో పాటు సర్కిల్ 3 జోనల్ కమిషనర్ శివరామకృష్ణ, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం వందేమాతరం

### ఫ్లాగ్ మార్చ్ జెండా కవాతు

### జాతీయ జెండా ఆవిష్కరణ మరియు ఫ్లాగ్ మార్చ్ 78వ స్వాతంత్ర దినోత్సవం



విజయవాడ రిపోర్టర్: (శుభోదయం న్యూస్):ఆగస్టు 15 గురువారం ఉదయం 10 గంటలకు బిఆర్ టి ఎస్ రోడ్డు ఊర్వశి థియేటర్ ఎదురుగా గాంధీనగర్ విజయవాడ జాతీయ జెండా ఆవిష్కరణ మరియు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడును. కావున మహిళలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళ సంఘాలు, స్థానిక పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువతి/ యువకులు, పత్రికా %ఛ% మీడియా ప్రతినిధులు, ప్రజాసంఘాలు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజ సేవకులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, ప్రజలు, మానవ హక్కుల సంఘలు, టీచర్లు, డాక్టర్లు, లాయర్లు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎ 1 ఫౌండేషన్ వారు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏ వన్ ఫౌండేషన్ వారు సర్టిఫికెట్ అందిస్తారు.

## యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ అన్నారు. సుజనా ఫౌండేషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, సంయుక్త ఆధ్వర్యంలో శనివారం భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో సుజనా మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు రాక నిరుద్యోగం భారీగా పెరిగింది అన్నారు. జాబ్ మేళాకు ఏడు వేల పైచిలుకు నిరుద్యోగులు హాజరయ్యారని, 1680 మంది మొదటి విడతగా ఉద్యోగాలు పొందారని మరో 2400 మందిని మరికొద్ది రోజుల్లో నిర్వహించే రెండవ జాబితాలో నిర్వాహకులు ఎంపిక చేస్తారని తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలకు సంబంధించిన ఉత్తర్వు కాపీలను అందజేశారు. మోదీ కౌశల్ వికాస్ యోజన ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి జీవనోపాధిని మెరుగుపరుస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి సహకారంతో విజయవాడ పార్లమెంటు పరిధిలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కలుపుకునే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు.సుజనా ఫౌండేషన్ ద్వారా అనేక వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పించామని రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను రెట్టింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ చింతపల్లి అజయ్, మోహన్ వంశీ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్, జనసేన నాయకులు బాడిత శంకర్, యేదుపాటి రామయ్య, రౌతు రమ్య ప్రియ, తిరుపతి అనూష, బొమ్ము గోవింద లక్ష్మి, కూటమి నాయకులు

## 48 గంటల్లో కేసును చేదించి చోరీ చేసిన నగదును రికవరీ చేసిన 1 టౌన్ సిఐ



**(శుభోదయం న్యూస్):** స్టేట్ బ్యూరో, విజయనగరం పట్టణం ప్రదీప్ నగర్ నివాసి అయిన బెహరా మంగా అను ఆమె తన సొంత పని నిమిత్తం బొబ్బిలి వెళ్తూ ఉండగా ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఆమె బ్యాగ్ లో ఉన్న 50వేల రూపాయలు నగదు మరియు అర తులం బంగారు శతమానాల్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసాం. దర్యాప్తులో భాగంగా ఈరోజు పై కేసులో ముద్దాయిలు అయిన ఎర్రసాని ఎర్రమ్మ,యుర్రుల సాయి కుమారీ,ఉయ్యాల దుర్గమ్మ మరియు ఒక జువెనైల్ (చట్టంతో ఘర్షణ పడ్డ బాలిక)ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 50 వేల రూపాయలు నగదును అర తులం బంగారాన్ని స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ తరలించడం జరిగింది. ముద్దాయిలంతా తాడేపల్లిగూడెం చెందినవారు. పై ముద్దాయిలు అందరూ కూడా రద్దీ ప్రదేశాలలో ప్రయాణికులు వలే నటించి ఆర్టీసీ బస్సుల వద్ద ఆటో స్టాండ్ ల వద్ద ప్రయాణికుల నగదు మరియు బంగారు నగలను తస్కరించడం జరుగుతుంది. కావున ప్రజలు తమ విలువైన వస్తువులను తీసుకొని వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని రద్దీ ప్రదేశంలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకటవ పట్టణ పోలీసు వారి విజ్ఞప్తి చేశారు. నేరం జరిగిన 48 గంటల్లోపు కేసులు చేదించి చోరీ చేసిన మొత్తం నగదు మరియు బంగారాన్ని రికవరీ చేసిన సి ఐ ఎస్ . శ్రీనివాస్. ఎస్ ఐ జె . తారకేశ్వరరావు. క్రైమ్ సిబ్బంది శ్రీదేవి, శ్రీను, గౌరీ విజయనగరం డిఎస్పీ అభినందించినట్లు తెలియజేయడమైనది.


## ఏడుపాయల ఆలయంలో చోరీ...



పాపన్నపేట్ (శుభోదయం న్యూస్): ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయంలో మండపానికి ఉన్న గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు.మండపంలో ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు.ఆలయానికి కొంత దూరంలో ఉన్న చెట్ల పొదల వద్దకి తీసుకువెళ్లి రెండు హుండీల తాళాలు పగుల గొట్టి వాటిల్లో ఉన్న రూ.3వేలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.క్లూస్ టీం సభ్యులు వచ్చి ఆధారాలు సేకరించారు.ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## కృతిమ మేధస్సు గల యాప్ డెవలప్‌మెంట్ పైన సెషన్

### ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ - సిబిఐటి




హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): ఈ రోజు "కృతిమ మేధస్సు గల యాప్ డెవలప్ మెంట్"పై హైబ్రిడ్ మోడ్ లో సెషన్‌ను నిర్వహించారు. ఈ అంశంపై సెషన్ స్పీకర్ ఎంసీఏ విభాగం అధ్యాపకుడు డాక్టర్ జీఎన్ ఆర్ ప్రసాద్ ఉపన్యాసం చేశారు. ప్రస్తుత కాలంలో కృతిమ మేధస్సు పాత్ర గురించి ఆయన చెప్పారు. యాప్‌లు ఎలా తెలివైనవిగా మారుతున్నాయి. కృతిమ మేధస్సు ఆధారిత యాప్‌ను అభివృద్ధి చేయడం గురించి మరియు ఆలోచన నుండి విస్తరణ వరకు దాని దశల గురించి కూడా చెప్పాడు. పర్పస్ మరియు స్కోప్‌ని నిర్వచించడం, సరైన కృతిమ మేధస్సు మోడల్‌ని ఎంచుకోవటం, డేటా సేకరణ మరియు తయారీ, మోడల్ ట్రైనింగ్, మోడల్ మూల్యాంకనం, యాప్‌లో ఏకీకరణ, టెస్టింగ్, డిప్లాయ్‌మెంట్ మరియు మెయింటెనెన్స్ మరియు అప్‌డేట్‌లు గురుంచి వివరించారు. సలహాదారు - ఐ ఐ సి సి బి ఐ టి ప్రొఫెసర్ ఉమాకాంత్ చౌదరి మాట్లాడుతూ, ఈ రకమైన సెషన్స్ స్టార్టప్‌లకు సాంకేతికతను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఉత్పత్తి అభివృద్ధిలో సాంకేతికతను స్వీకరించడం వ్యవస్థాపకులకు పోటీ ప్రయోజనాన్ని పొందడంలో సహాయపడుతుంది అని తెలిపారు. ఇంజనీరింగ్ మరియు ఎమ్ సి ఎ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన విద్యార్థులు దుర్మరణం

### చాలా బాధాకరం : ఎస్ఎంసి ఛైర్మన్ గుత్తి కొండలరావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): పామూరు పట్టణంలో పాత చెరువులోకి ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన విద్యార్థులు లోతు ఎక్కువగా ఉండటంలో మునిగిపోయి మృతి చెందారు.మృతి చెందిన విద్యార్థులు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. విద్యార్థులు మృతి చెందడం చాలా బాధాకరమని వారి తల్లిదండ్రులకు తీరని లోటు అని ఛైర్మన్ గుత్తి కొండలరావు తెలిపారు. విద్యార్థుల మృతితో పట్టణంలో విషాదఛాయలు అలముకున్నవి.

## రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు ముగించాల్సిందే..

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం(శుభోదయం న్యూస్ ): జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో రాత్రి 11గంటల తరువాత ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో సంచరించినా, వ్యాపారాలు సాగించినా వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 10న ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణాల్లో రాత్రి 11గంటల తరువాత ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా, అన్ని రకాల వ్యాపారాలను బంద్ చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ఎక్కువగా యువత పట్టణాల్లో సహేతుకరమైన కారణాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నారన్నారు. రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే పోలీసు సిబ్బంది, అధికారులు ఇటువంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ఇందులో భాగంగా రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే అధికారులు, సిబ్బంది బస్టాండులు, రైల్వే స్టేషను, ముఖ్య కూడళ్ళల్లో అర్ధరాత్రి వరకూ వ్యాపారాలు నిర్వహించే టిఫిన్, పాన్ షాపులను, చిరు వ్యాపారులను కట్టడి చెయ్యాలన్నారు. రాత్రి 11గంటల తరువాత పట్టణాల్లో ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో అనుమానస్పదంగా సంచరించినా వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రైల్వే స్టేషను వద్ద గత రాత్రి 11గంటల తరువాత పట్టుబడిన యువతను జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం వన్ టౌన్ సిఐ పోలీసు స్టేషనుకు తరలించి, కౌన్సిలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కూడా దాడులను విస్తృతం చేయాలన్నారు. పట్టణ, గ్రామ శివార్లలోని లే-అవుట్స్, నిర్జన ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపైనా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపైనా కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా, మద్యం సేవించి వాహనాలను నడిపి, ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారుల పైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, వాహన తనిఖీలను, డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగు తనిఖీలు ముమ్మరం చేసి, కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసారు.

## జీడి తోటలో పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

### 2,500 కిలోల పి.డి.ఎస్. రైస్

### స్వాధీనం చేసుకున్న విజయనగరం 2వ పట్టణ పోలీసులు



విజయనగరం జిల్లా (శుభోదయం న్యూస్ ):భోగాపురం మండలం బసవపాలెం గ్రామ శివార్లలోని జీడి తోటలో పేకాట ఆడుతున్నవారిపై టాస్ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.1,26,500/-ల నగదు, 11 మొబైల్స్, 3 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు10న తెలిపారు. జిల్లా ఎస్పీగార్కి వచ్చిన సమాచారం మేరకు టాస్కోర్స్ సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ సాగర్ బాబు ఆధ్వర్యంలో టాస్కోర్స్ పోలీసులు భోగాపురం మండలం బసవ-పాలెం గ్రామ శివార్లలోని జీడి తోటలో పేకాట




ఆడుతున్న వారిపై రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బెట్టింగులకు వినియోగిస్తున్న రూ. 1,26,500/- ల నగదును, 11 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం భోగాపురం పోలీసులకు అప్పగించారు. భోగాపురం సిఐ ఎ.రవికుమార్ విచారణ చేపట్టి, పేకాట ఆడిన 15మందిపై కేసు నమోదు చేసి, నిర్వాహకునితో సహా 14 మందిని అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి గురించి కూడా భోగాపురం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. చట్ట విరుద్ధంగా పేకాటలు, గుండాటలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. అదే విధంగా గంట్యాడ మండలం రామవరం గ్రామం వద్ద గంట్యాడ ఎస్ఐ బి.సురేంద్ర నాయుడు మరియు సిబ్బంది డైనమిక్ వాహన తనిఖీలు చేపట్టి, తమిళనాడుకు చెందిన ఒక వ్యాపారి కంటైనరులో 40 పశువులను తరలిస్తుండగా, పట్టుకొని, వారిపై కేసు నమోదు చేసి, 10 పశువులను, కంటైనరును సీజ్ చేసామన్నారు. నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రి సమీపంలో నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల పోలీసులు ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలు చేపట్టి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒకరిను అదుపులోకి తీసుకొని, ఒక లారీని, 10 టన్నుల ఇసుకను సీజ్ చేసారు. విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో కొత్తపేట మండపం వద్ద 2వ పట్టణ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్ మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి, బొలేరో వాహనంలో పి.డి.ఎస్. రైస్ ను విశాఖపట్నం తరలిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని, 50 బస్తాల (2,500కిలోల) పి.డి.ఎస్, బొలేరో వాహనంను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టి, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వాహన తనిఖీల సమయంలో ఎం.వి.నిబంధనలను అతిక్రమించిన 339 మందికి రూ.95,455/-లను ఈ- చలానాలను విధించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## తండ్రి పేరు పెట్టుకుని మరీ పల్నాడును ఎండబెట్టిన ఘనుడు జగన్: ఎమ్మెల్యే జీవీ



: పల్నాడు జిల్లా: (శుభోదయం న్యూస్ ):కరవు నివారణ ప్రాజెక్టుకు తండ్రి పేరు పెట్టుకుని మరీ పల్నాడును ఎండబెట్టిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వం హయాంలోనే ప్రారంభించిన ప్రాజెక్టుకు కనీసం రూపాయి కూడా ఇవ్వకుండా, కిలోమీటర్ పని కూడా ముందుకు తీసుకుని వెళ్లకుండా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని మండిపడ్డారాయన. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టులన్నింటికీ పాతపేర్లు పునరుద్ధరిస్తూ, పల్నాడు కరవు నివారణ ప్రాజె క్టుకు వైఎస్ పేరును తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మనస్పూర్తిగా స్వాగిస్తున్నామన్నారు జీవీ. అత్యంత వెనకబాటుకు చిరునామాగా ఉన్న పల్నాడు ప్రాంతంలో 4 జిల్లాల రైతులకు నీళ్లిచ్చే ఈ పథకానికి ఐదేళ్లు మోకాలడ్డారని... తండ్రి పేరు పెట్టుకుని కూడా పైసా పని చేయని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారాయన. పల్నాడు కరవు కష్టాలు తీర్చడానికి నదుల అనుసంధాన ం ఒక్కటే మార్గమని, అందులో పెన్నా- గోదావరి లింకింగ్ కీలకమని మొదట గుర్తించింది... ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారు జీవీ. ఆ దిశగానే గత ప్రభుత్వం లోనే అన్ని ఏర్పాట్లు చేసి, కాంట్రాక్టర్లను నియమించి పనులు ప్రారంభించినా వాటిని మూలకు చేర్చిన వ్యక్తి జగన్ అన్నారు. తర్వాత పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా జగన్ రెడ్డి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టుపై దృష్టి సారించడం సంతోషం కలగిస్తోందని, త్వరలోనే కరవు నివారణ ప్రాజెక్టు పూర్తి, పచ్చనిపల్నాడు స్వప్నం సాకారం అవుతోందనే నమ్మకం కలుగుతోంద న్నారు జీవీ. పల్నాడును కృష్ణా, గోదావరి జలాలతో సుభిక్షం చేయాలనే చంద్రబాబు సంకల్పం అని అందుకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు జీవీ ఆంజనేయులు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్ ) పిడుగురాళ్ల పట్టణంలోని 6 వ వార్డులోని 4 వ సచివాలయం నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనీమియా, జాయింట్ డిస్క్ లో, హెచ్ టి ఎన్,కు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.సీజన్లో వచ్చే వ్యాధుల గురించి, ఆయుర్వేద వైద్యం గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే మేఘమాల ఎండి, సిబ్బంది డి ప్రభు ప్రసాద్,డి బాబు, హనుమంతరావు నాయక్,కోటేశ్వరమ్మ,ఏఎన్ఎం సీతామహాలక్ష్మి,ఆశా వర్కర్లు,సచివాలయ అడ్మిన్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ఫౌండేషన్ కు అప్పజెప్పవద్దు

### మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి

### కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు....



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): మధ్యాహ్న భోజన పథకం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు అప్పజెప్పే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అడ్డగూడూర్ మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి శనివారం రోజున అడ్డగూడూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు.తదనంతరం మాట్లాడుతూ.... పెండింగ్ లో ఉన్న మధ్యాహ భోజన కార్మికుల వేతనాలు,గుడ్ల బిల్లులను,వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూపాయలు 10 వేలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని గుర్తుచేశారు.నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పుచేసి మరి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంటచేసి పెడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాలలు ప్రారంభమయిన చేసిన వాటికే బిల్లులురాక కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.పైగా సమయానికి వడ్డించాలి రుచికరంగా ఉండాలి అంటూ బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని కొన్ని పాఠశాలల్లో ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.బిల్లులు రాకుండా వడ్డించడం ఎలా...? కనుక రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న హైదరాబాదులో విజయ దండోరా

### లక్ష డబ్బులతో మందకృష్ణ మాదిగకు స్వాగతం

### జిల్లా అధ్యక్షులు మంతెన చందు మాదిగ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): మూడు దశాబ్దాల నిర్విరామ త్యాగపూరిత పోరాటాల ద్వారా మాదిగ జాతికి విజయనందించి ఈనెల 13న హైదరాబాద్ గడ్డపై అడుగుపెట్టబోతున్న మహాజన ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కి లక్ష డబ్బులతో స్వాగతం పలుకుదామని అందుకు యావత్ మాదిగ జాతి ఈనెల 13న హైదరాబాదు చేరుకోవాలని పిలుపునిస్తున్నాం ఈరోజు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు మంతెన చందు మాదిగ ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ ఎమ్ ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్ మాదిగ ఎమ్ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీను మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కల్వల మల్లేష్ మాదిగ అంబాల నరేష్ మాదిగ నెరువట్ల రామస్వామి అరికిళ్ళ లక్ష్మణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా మందుల కిరణ్..



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికను శనివారం పాఠశాల ప్రిన్సిపల్ రమా ఆధ్వర్యంలో నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షునిగా అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తదనంతరం నూతన అధ్యక్షుడు మందుల



కిరణ్ మాట్లాడుతూ.,...తన ఎన్నికకు సహకరించిన అడ్డగూడూర్ గురుకుల ప్రిన్సిపాల్ రమ కు ధన్యావాదాలు తెలియజేస్తూ....పిల్లల తల్లిదండ్రుల పేరేంట్స్ కు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సహకరిస్తానని అన్నారు.గురుకుల విద్యార్థినీల విద్యాభ్యాసం గురించి గురుకుల పాఠశాలలో పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలు అందేలా ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా పనిచేస్తామని అన్నారు.అడ్డగూడూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఇక్కడి ఉపాధ్యాయులకు మా ఫేరేంట్స్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సిర్పంగి బాలకృష్ణ , ఉపాధ్యక్షులుగా డప్పు యాదగిరి, కార్యదర్శిగా కూరపాటి సుమలత, కమిటీ సభ్యులుగా సంజీవ, బీరయ్య, యాదగిరి, నరసింహ, జనార్ధన్ , వసంత ఎన్నుకోబడ్డారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులే సైకోలు...

## కారంపూడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువుల బాగోతం




కారంపూడి, (శుభోదయం న్యూస్): కారంపూడిలో పలు స్కూల్ లలో వారాల వ్యాధిలో సైకోలుగా మారుతున్న ఉపాధ్యాయులు. ధైర్యం చేసి తల్లిదండ్రులకు చెబుతున్న విద్యార్థులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వైనం. ఇంకా వెలుగులోకి రానివి ఎన్నో.. పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు నేర్పాల్సిన గురువులే పాడు పనులు చేస్తున్నారు. అసలు ఏం జరుగుతోంది. అడిగే వారే లేరు. కారంపూడి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో కీచక ఉపాధ్యాయులు ఎక్కువయ్యారు. వారి మీద చర్యలు లేవు. పట్టించుకోని అధికారులు. మొన్న పెద్ద కొదమగుండ్ల గ్రామంలో గల హైస్కూల్లో బాలులను నిన్న మోడల్ స్కూల్ నందు బాలికలను మరి రేపు శిక్షణ గురించి దేవుడెరుగు అసలు రక్షణ ఏది ? వేలల్లో లక్షల్లో జీతాలు చదువుల్లో మార్క్స్ పర్సంటేజీలో ర్యాంకుల్లో (జీరోలు.) పైకి మాత్రం గురువులు కానీ లోపల సైకోలు... ఇది కొంతమంది ఫోజ్ కొట్టే ఉపాధ్యాయులు తీరు... ఇకనైనా వీళ్ళ తీరు మారదా మార్చలేమా, రానున్న రోజుల్లో కారంపూడి మండలాన్ని అక్షర మండలంగా కనీసం జిల్లాస్థాయిలో నైనా చూడాలన్న తల్లిదండ్రుల ఆవేదన ఎప్పటికీ తీరుతుందో చూడాలి.

## అమ్మవారికి అలంకరణ నిమిత్తంహైదరాబాద్ వాసి బంగారు నత్తు బహుకరణ





విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ :శనివారం హైదరాబాద్ కు చెందిన ఎన్ దయానంద్ దంపతులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 52 గ్రాములు బరువు గల బంగారు నత్తును, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, మరియు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు, కలిసి దేవస్థానమునకు అందజేసినారు. ఆలయ అధికారులు వీరికి, అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేసినారు.

## శిద్దా రాఘవరావు పుట్టినరోజున వృద్ధులకు 25వేలు ఆర్థిక సాయం- అన్నదానం




ఒంగోలు, శుభోదయం న్యూస్ : మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిస్సయిలైన ఐదు మంది పేదలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున వైద్య ఖర్చులకు 25 వేల రూపాయలు అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మంచి మనసు దాతృత్వం కలిగిన శిద్దా రాఘవరావు పుట్టిన రోజు సందర్భంగా పేదలకు ఆర్థిక సాయం అందించడం వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ చేయడం శివం శరణాలయంలో వృద్ధులకు మూడు పూటలా పౌష్టిక ఆహారంతో భోజనం ఏర్పాటు చేయడం- శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలో అనాధలకు యాచకులకు 300 మందికి పైగా అన్నదానం చేయడం మానవత్వంతో కూడిన మంచి సేవా కార్యక్రమం అని తెలిపారు. శి వం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి తరపున శిద్దా రాఘవరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సేవ కార్యక్రమంలో చిక్కాల కిరణ్ కుమార్ కంది మురళి మల్లవరపు శ్రీనివాసరావు. కొమ్మి శ్రీనివాసరావు. అవిశా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవకు మించిన సేవ మరొకటి లేదు



ఒంగోలు, (శుభోదయం న్యూస్):సమాజంలో మానవాళికి సేవ చేయటం కంటే మించిన మరో సేవ లేదని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎం.రామచంద్రారెడ్డి అన్నారు. మానవాళికి మహోపకారం చేయాలనే తలంపుతో ప్రారంభించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖను (106వ శాఖ ) ఈరోజు (10.8.24 శనివారం) ఆయన ఒంగోలు నందు ప్రారంభించారు. ఒంగోలు శాఖ నూతన కమిటీని మరియు ఫ్రీజర్ బాక్స్ లను, శాంతిరథ సేవలను ఆయన ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన ఒంగోలు మానవత కమిటీకి చైర్మన్ గా శ్రీ తమటం రామిరెడ్డి వైస్ చైర్మన్ గా ఓగిరాల రాధాకృష్ణమూర్తి కన్వీనర్ గా మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షులుగా కె. వెంకట రెడ్డి ఉపాధ్యక్షులుగా పోతకమూరి శరభ లింగాచారి , ప్రధాన కార్యదర్శిగా కొప్పోలు సురేష్, కార్యదర్శిగా డి.చంద్రశేఖర్, ఉప కార్యదర్శిగా మంగళగిరి నరసింహారావు, కోశాధికారిగా మద్దాల భోజి రెడ్డి మరియు డైరెక్టర్స్ గా పి.శ్రీనివాస రెడ్డి, మోత్కుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి) మహిళా కార్యదర్శిగా శ్రీమతి పి రాజసులోచన ఎన్నిక కాబడినారు. అనంతరం శాంతిరథానికి రెండు లక్షల రూపాయలు మరియు సంస్థకు మరో ఒక లక్ష రూపాయలు ఇచ్చిన దాత శ్రీమతి శిఘాకొల్లి కనకదుర్గా దేవి, ఫ్రీజర్ బాక్స్ లకు 70,000 చొప్పున ఇచ్చిన దాతలు శ్రీమతి జూలూరి నాగలక్ష్మి, మద్దాల భోజ రెడ్డి దంపతులను, మద్దాల కృష్ణారెడ్డి తమటం రమ్య, మహేశ్వర్ రెడ్డిలను, విశ్వబ్రాహ్మణ కుల సంఘ అభివృద్ధికి పాటుపడిన మాజీ ఎమ్మెల్సీ గానాల రామ్మూర్తి విగ్రహ కమిటీ సభ్యులు లక్ష రూపాయలు విలువచేసే ఫ్రీజర్ బాక్సును ఇచ్చిన దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాటాల గోపి జిల్లా చైర్మన్ కె.ఎల్లమంద రెడ్డి , కనిగిరి శాఖ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావు, పొదిలి శాఖ చైర్మన్ ముప్వల పార్థసారథి, పామూరుశాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, చైర్మన్ రామిరెడ్డి, సింగరాయకొండ శాఖ అధ్యక్షులు నారాయణ మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు



## మాన్ దొడ్డిలో టిబి క్యాంప్ టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్

జోగులాంబ గద్వాల జిల్లా, (శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో రాజోలి మండల పరిధిలోని మాన్ దొడ్డి గ్రామము లో ఈ నెల 13న మంగళవారం రోజు ఉదయం 9గంటలకు టిబి క్యాంప్ నిర్వహిస్తున్నామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితుల గుర్తించి పేర్లు నమోదు చేసి వారికి గళ్ళ డబ్బా ఇవ్వాలని ఆయన అన్నారు, దగ్గు, జ్వరం, ఆయాసం, బరువు తగ్గడం, ఆకలి మందగించటం తదితర లక్షణాలు ఉన్నవారికి తప్పకుండా గళ్ళ పరీక్ష చేయించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఏ సి ఎఫ్ సర్వే చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమకు కేటాయించిన టార్గెట్ ను పెద్ద దన్వాడ, నసనూర్, చిన్న ధన్వడ, పచ్చర్ల, మాన్ దొడ్డి గ్రామాల ఆశా కార్యకర్తలు ఒక్కొక్కరు 10గళ్ళ డబ్బా లు చొప్పున తీసుకుని రావాలని సిబ్బందిని కోరారు, ఈ టిబి క్యాంప్ లో హెల్త్ సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

## శంకరంబాడి సుందరాచార్యులు 110వ జయంతి వేడుకలు



(శుభోదయం న్యూస్):'రాకా"సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్పీ బాలు సాంస్కృతిక మందిరంలో శంకరంబాడి సుందరాచార్యులు 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అలీ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచార్యులు సాహిత్యంతో తెలుగు చేశారన్నారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయం అన్ని ప్రాంతాలను ప్రశ్నించడం జరిగిందని ఈ పాట మొదటిగా పంటూరు సూర్యకుమారి గాత్రం ద్వారా పరిపూర్ణత చేకూరిందని తెలియజేశారు. సభాధ్యక్షులు రాకా సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి మాట్లాడుతూ తెలుగు తల్లి గొప్పతనాన్ని తెలుగు పాట అయినా మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాట రచయిత శంకరపాటి సుందరాచార్యులకు ఘన నివాళి అర్పించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ భమిటిపాటి రామకృష్ణ మూర్తి శ్రావ్యంగా పాడి సభికులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమానికి బ్రౌన్ మందిర నిర్వాహకులు సన్నిధానం శాస్త్రి, రాకా ఉపాధ్యక్షులు తిరుమల కృష్ణమోహన్, కోశాధికారి సురపరెడ్డి తాతారావు, సభ్యులు వేరుకొండ రాధా కుమారి,స్వామి, బమ్మిడిపాటి రామకృష్ణమూర్తి, సాయి, రాకా ప్రధాన కార్యదర్శి జీవి రమణ, సభ్యులు దేవకుమార్, రిటైర్డ్ ఏఈ సాయి, తదితరులు శంకరంబాడి సుందరాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి సమర్పించారు.

## ఇద్దరు వ్యక్తులకు 14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ :సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బుడమేరు వంతెన వద్ద శుక్రవారం తెల్లవారుజామున5 గంటల సమయంలో నంద్యాల రమేష్ సన్నాఫ్ శ్రీను, వారి బాబాయి అయిన వెంకటేశ్వర్లు ఇద్దరు రాత్రి డ్రైనేజీ పనిచేసి టీ తాగు నిమిత్తం రిక్షాపై బుడమేరు వంతెన వద్దకు వెళ్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు బైక్ మీద వచ్చి రిక్షా అడ్డంగించి రమేష్ ను చేతులతో కొట్టి అతని జేబులో ఉన్న 1860 రూపాయలు బలవంతంగా లాక్కుని వెళ్లిపోగా అంతట పోలీస్ స్టేషన్కు వచ్చి రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్సై ప్రసన్న, సిఐ, ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తూ శనివారం ఉదయం 11 గంటలకు ప్రాథమిక వైద్యశాల వాంబే కాలనీ నందు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోనికి తీసుకుని విచారించగా, తమ్మిశెట్టి సందీప్, సిద్దిపల్లి అప్పన్న, వాంబే కాలనీ మధ్య వత్తులు సమక్షంలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 500 రూపాయల నగదు ఏపీ 37 ఎల్ 5420 పల్సర్ బైక్ను స్వాధీనం చేసుకున్నారు అనంతరం కోర్టు వారి ఎదుట హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించడం అయింది

యాడికి (శుభోదయం న్యూస్):మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వివరాల మేరకు




శనివారం సాయంత్రం తాడిపత్రి పెన్నానది నుంచి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలానికి తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్లు చింతలాయపల్లి దగ్గర పట్టుకుని రంగరాజు అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని సీఐ నాగార్జున రెడ్డి తెలియజేశారు.

## అంగన్ వాడీ టీచర్లకు 2 లక్షలు, ఆయాలకు లక్ష.. సీతక్క అదిరిపోయే న్యూస్



హైందరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీలకు గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణలో ప్రత్యేకంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు మంత్రి సీతక్క. మహిళా శిశు సంక్షేమ శాఖ అవసరాలను కేంద్రం ముందుంచిన సీతక్క ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త అంగన్ వాడి సెంటర్లను మంచేసారు జూరు చేయావిజ్ఞప్తి సీతక్క.లని కేంద్రాన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లకు కొత్త ట్యాబ్ లు ఇవ్వాలని కోరింది సీతక్క. అంగన్ వాడీ కేంద్రాల్లో నర్సీరీ క్లాస్ లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కేంద్రం నుంచి మరింత సహాకారం అవసరం అని పేర్కొంది. 3989 మిని అంగన్ వాడీలను మెయిన్ అంగన్ వాడీలకు గా మార్చాం. అక్కడ టీచర్లకు ట్రెయినింగ్ ఇచ్చి మెరుగైన సేవలు అందిస్తున్నాం. రిటైర్ అవుతున్న అంగన్ వాడీ టీచర్లకు 2 లక్షలు, ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వబోతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు.

## హమాస్‌తో చర్చలపై నెతన్యాహూ కీలక ప్రకటన



జెరూసలెం: గాజాలో కాల్పుల విరమణపై హమాస్‌తో చర్చలకు ఓకే అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పష్టం చేశారు. అయితే నెతన్యాహూ ప్రకటనపై హమాస్ ఇంకా స్పందించలేదు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆగస్టు 15న దోహా లేదా కైరోలో చర్చలుండే అవకాశముందని మధ్యవర్తిత్వం వహిస్తున్న మూడు దేశాలు అమెరికా, ఈజిప్టు, కైరో తెలిపాయి. సమయం వృథా కాకుండా గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేసే దిశగా చర్చలు జరపాలని ఇజ్రాయెల్, హమాస్‌లకు మూడు దేశాలు పిలుపునిచ్చాయి. హమాస్ చీఫ్ హానియే హత్యకు ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థే కారణమని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో చర్చలకు హమాస్ ఓకే అంటుందా లేదా అన్నదానిపై సందిగ్ధత నెలకొంది.గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై పాలస్తీనాలోని గాజా కేంద్రంగా పనిచేసే తీవ్రవాద సంస్థ హమాస్ మెరుపు దాడి చేసి వందల మందిని బలిగొన్నది. దీంతో అప్పటి నుంచి ఇజ్రాయెల్ గాజాపై దాడులు చేస్తోంది. ఈ దాడులతో గాజా ఇప్పటికే ఛిద్రమైపోయింది. ఇక్కడ కాల్పుల విరమణ పాటించడానికి తమ దేశం నుంచి బంధీలుగా తీసుకెళ్లిన వారిని హమాస్ విడుదల చేయాలని ఇజ్రాయెల్ షరతు విధించింది.

## ఈ ఉగ్రవాదుల ఆచూకీ చెబితే రూ. 5 లక్షల రివార్డు



ఢిల్లీ: ఇటీవలి కాలంలో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు కలకలం సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది సంయుక్త ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, ఉగ్రవాదులకు మధ్య పలుచోట్ల ఎదురుకాల్పులు జరిగాయి. తాజాగా జమ్ముకశ్మీర్‌లోని కథువా పోలీసులు నలుగురు ఉగ్రవాదుల స్కెచ్‌లను విడుదల చేశారు. ఈ ఉగ్రవాదులు చివరిసారిగా ధోక్ ఆఫ్ మల్హార్, బానీ, సియోజ్‌ధర్‌లో కనిపించారు. వీరికి సంబంధించిన సమాచారం ఇచ్చిన వారికి రూ.5 లక్షల రివార్డు కూడా ప్రకటించారు. జూన్ 9న రియాసీలో జరిగిన ఉగ్రదాడి తర్వాత జమ్మూ డివిజన్‌లో తీవ్రవాద ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. శివఖోడి నుంచి వైష్ణోదేవికి వెళ్తున్న బస్సును ఉగ్రవాదులు చుట్టుముట్టారు. అనంతరం డ్రైవర్‌పై కాల్పులు జరిపారు. డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, బస్సు అదుపు తప్పి కాలువలో పడింది. అనంతరం ఉగ్రవాదులు బస్సుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తొమ్మిదిమంది మరణించగా, 41 మంది గాయపడ్డారు. ఈ దాడి జరిగిన రెండు రోజుల తరువాత కథువాలో రెండు ఉగ్రవాద ఘటనలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 11న జమ్మూ డివిజన్‌లోని కథువా, దోడా, భదర్వాలో ఉగ్రదాడులు జరిగాయి. నాటి ఎన్‌కౌంటర్‌లో భారత సైనికులు ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

## ఆ రాష్ట్రంలో ఏటా రెండుసార్లు స్వాతంత్ర్య వేడుకలు



ఢిల్లీ: ఆగస్టు 15న దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. అయితే మనదేశంలోని ఆ రాష్ట్రంలో రెండుసార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతాయి.

దీనివెనుక చారిత్రక కారణం ఉంది.

గోవాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏడాదికి రెండుసార్లు జరుపుకుంటారు. వినడానికి ఇది కొంచెం వింతగా అనిపిస్తుంది. భారతదేశం 1947, ఆగష్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యం పొందింది. బ్రిటీష్ వారు భారతదేశానికి రాకముందే పోర్చుగీస్‌వారు గోవాలో స్థిరపడ్డారు. భారతదేశంలో బ్రిటిష్ పాలన ముగిసినప్పటికీ, పోర్చుగీస్‌వారు 14 ఏళ్ల తర్వాత గోవాకు స్వాతంత్ర్యాన్ని అందించారు. పోర్చుగీసువారు 1510 నుండి గోవాలో తిష్టవేశారు. అక్కడ నివసిస్తున్న హిందువులను నానా హింసలకు గురిచేశారు. పోర్చుగీస్ ప్రభుత్వం ఎవరైనా హిందువులు స్వచ్ఛందంగా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, వారికి 15 ఏళ్లపాటు పాటు భూమి పన్ను నుండి విముక్తి కల్పిస్తామని ప్రకటించింది. భారతదేశనికి స్వాతంత్ర్యం లభించాక గోవాను భారత్ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించింది. అయితే పోర్చుగీస్ వారు దీనిని వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో 1940 నుంచి గోవాలో స్వాతంత్ర్య ఉద్యమం తీవ్రమయ్యింది. పలు సత్యాగ్రహాలు నిర్వహించారు. గోవాను మహారాష్ట్రలో కలపాలని కొందరు, కర్ణాటకలో కలపాలని మరికొందరు డిమాండ్ చేశారు. కొందరు పోర్చుగీసు వారి ఆధీనంలో ఉంటూ, స్వయంప్రతిపత్తిని కోరుకున్నారు. మరికొందరైతే పూర్తి స్వాతంత్ర్యం కోరుకున్నారు. ఈ పరిస్థితులను గమనించిన మహాత్మాగాంధీ గోవా విముక్తి విషయంలో అందరూ ఏకతాటిపైకి రావాలని సూచించారు. 1947లో పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమయ్యింది. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పోర్చుగీస్ ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నించింది. 1961, డిసెంబరు18న నేవీ, ఎయిర్ ఫోర్స్‌తో పాటు 30 వేల మంది భారతీయ సైనికులు గోవాపై దాడి చేసి ఫోర్చుగీసువారిని గోవా నుంచి తరిమికొట్టారు. ఈ మొత్తం ఆపరేషన్‌కు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' అనే పేరు పెట్టింది. సందర్భాన్ని పురస్కరించుకుని గోవాలో ప్రతీయేటా డిసెంబరు 19న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. అలాగే భారత్‌లో గోవా భాగమైనందున ఆగస్టు 15న కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుంటాయి.

## బాలినేనా మజాకా..! ఒంగోలులో ఈవీఎంల పరిశీలన



అమరావతి: ఏపీలో ఎన్నికల తర్వాత చాలామంది ఈవీఎంలపై ఆరోపణలు చేశారు. కానీ మాజీ మంత్రి బాలినేని మాత్రం ఓ పద్ధతి ప్రకారం ఎన్నికల కమిషన్ ని సంప్రదించారు. చివరకు తాను అనుకున్నది సాధించారు. ఒంగోలులో ఈనెల 19నుంచి 24 వరకు ఈవీఎంల పరిశీలన జరుగుతుందని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. డమ్మీ బ్యాలెట్ లతో ఈవీఎంలను పరిశీలిస్తారు. ఈవీఎంల గోల్ మాల్ వల్ల ఏపీలో వైసీపీ ఓడిపోయిందని ఆ పార్టీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో బాలినేని ఈసీకి ఫిర్యాదు చేయడంతోపాటు తమ అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు. మొత్తం 12 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. విచారణకు రూ.5,66,400 ఫీజు కూడా చెల్లించారు. దీంతో ఈ అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై పడింది. ఈవీఎంలు తయారు చేసిన వాటిపై భెల్ కంపెనీ ద్వారావచ్చిన అనుమానాలకు సమాధానం ఇప్పించాలని ఈసీ ప్రయత్నిస్తోంది.

రీకౌంటింగ్ కాదు..

ప్రస్తుతం జరిగేది రీకౌంటింగ్ కాదని, కేవలం డమ్మీ బ్యాలెట్ లతో ఈవీఎంల పరిశీలన అని చెబుతున్నారు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బెల్ కంపెనీ ఇంజనీర్లతో డమ్మీ బ్యాలెట్‌లు ఏర్పాటు చేసి ఫిర్యాదు చేసిన వారికి చూపించబోతున్నట్టు ఆమె తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పారు.

## “ఏ దుస్తులు వేసుకోవాలో మీరెలా నిర్ణయిస్తారు”.. హిజాబ్ వివాదంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..




న్యూఢిల్లీ: హిజాబ్, బురఖా, నిఖాబ్ ధరించడంపై నిషేధం ఉన్న ముంబైలోని ఓ ప్రైవేట్ కాలేజీ సూచనలను సుప్రీంకోర్టు పాక్షికంగా స్టే విధించింది. ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠే కాలేజీని నిర్వహిస్తున్న ‘చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీ’కి నవంబర్ 18లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. క్యాంపస్‌లో హిజాబ్, బురఖాలకు వ్యతిరేకంగా ముంబయిలోని ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల సర్క్యులర్‌ను జారీచేసిన సంగతి తెలిసిందే. కాలేజీ ఆదేశాలను సవాలు చేస్తూ ముస్లిం విద్యార్థులు బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు కళాశాలకు అనుకూలంగా తీర్పు చెప్పడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాలేజీ ఆదేశాలపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. యాజమాన్యం తరఫు న్యాయవాది మాధవి దివాన్ తన వాదనలు వినిపించారు. విద్యార్థుల మతం బహిర్గతం చేయకూడదనే లక్ష్యంతో ఈ నిబంధన పెట్టినట్లు కోర్టుకు తెలిపారు. దీంతో ఒక్కసారిగా న్యాయమూర్తులు మండిపడ్డారు. విద్యార్థుల పేర్లలో మతం ప్రతిబింబించలేదా? పిల్లలను వారి రోల్ నంబర్లను బట్టి పిలుస్తారా?, మతాన్ని బహిర్గతం చేయొద్దనేది మీ ఉద్దేశమైతే విద్యార్థులు బొట్టు ఎందుకు పెట్టుకుంటున్నారు? బొట్టు పెట్టుకోవడాన్ని ఎందుకు నిషేధించలేదు? ఇలాంటి నిబంధనలను అమలు చేయడం అంటే మతాన్ని బయటపెట్టడం కాదా? అని న్యాయస్థానం ప్రశ్నించింది. కాలేజీ ఎప్పటి నుంచి నడుస్తోంది అని జస్టిస్ ప్రశ్నించారు. 2008 నుంచి ఉనికిలో ఉందని మాధవి దేవాన్ బదులిచ్చారు. దీనిపై న్యాయమూర్తి మాట్లాడుతూ.. ‘ఇన్నేళ్లుగా మీరు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు.. మీకు హఠాత్తుగా ఎందుకు గుర్తుకు వచ్చింది? ఇన్నేళ్ల తర్వాత మీరు ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం విచారకరం. బొట్టుతో వచ్చే విద్యార్థులను అనుమతించబోమని చెప్పగలరా? అని నిలదీసింది. దీనిపై మాధవి దివాన్ మాట్లాడుతూ.. ‘441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు ఆనందంగా హాజరయ్యారు. ఈ నిబంధనలపై కొంతమంది విద్యార్థులు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.” అని తెలిపారు. “అమ్మాయిలు ఏ దుస్తులు వేసుకోవాలో మీరెలా నిర్ణయిస్తారు.. అమ్మాయిలు ఏ రకమైన దుస్తులు వేసుకోవాలనుకుంటున్నారో వారికే వదిలేయాలి” అని కోర్టు వ్యాఖ్యానించింది.

## హమాస్ నిర్మూలనే లక్ష్యంగా సాగుతున్న ఇజ్రాయెల్.. గాజాలో మళ్ళీ దాడి.. 100 మంది మృతి



గత ఏడాది హమాస్ ఉగ్రవాదులు అకస్మాత్తుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేసి.. మరణ హోమం సృష్టించారు. కొన్ని వందల మందిని బందీలుగా తీసుకుని వెళ్ళారు. తమపై జరిగిన దాడులకు ప్రతీకార దాడులు చేస్తామని ప్రకటించింది. హమాస్‌ను భూస్థాపితం చేస్తామంటూ 10 నెలల నుంచి గాజాలోని హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులుచేస్తూనే ఉంది. అయితే ఇటీవల హమాస్ కు భారీ దెబ్బ తగిలింది. హమాస్ తో పాటు హెజ్‌బొల్లాల కీలక నేతలు దాడుల్లో మరణించారు. దీంతో హమాస్ కు సాయంగా ఇరాన్ .. యుద్ధంలోకి దిగనున్నట్లు హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా హమాస్ ఉగ్రవాదులతో కలిసి దాడి చేసే ప్రమాదం ఉంది. దీంతో ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే మరోవైపు ఇజ్రాయెల్ గాజాలో వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటున్న హమాస్ కి చెందిన వ్యక్తులపై దాడు నిర్వహిస్తూనే ఉంది. నిరంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుపడుతోంది. తాజాగా తూర్పు గాజాలోని ఓ పాఠశాలలో తలదాచుకున్న వారిపై ఇజ్రాయెల్ దాడి చేసిందని అంతర్జాతీయ మీడియా ప్రకటించింది. తూర్పు గాజాలో ఓ పాఠశాలో కొంతమంది నిరాశ్రయులు తలదాచుకుంటున్నారని.. వీరిని లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. ఈ దాడిలో దాదాపు వంద మందికి పైగా మరణించారని.. అనేక మంది గాయపడ్డారని తెలిపింది. గత వారంలో కూడా గాజాలోని మూడు పాఠశాలలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 30 మంది మరణించారు. పలువురు మృతి చెందారు. ఇక ఆగష్టు 1న దలాల్ అల్-ముఘ్రాబీ స్కూల్‌పై దాడి చేయగా.. 15 మంది మృతి చెందారు. గాజాలో హమాస్ నిర్మూలన జరిగే వరకూ తమ పోరాటం ఆపమని యుద్ధానికి తాము బయపడం అంటూ ఇజ్రాయెల్ ఇప్పటికే ప్రకటించింది. అదే విధమగా గాజాలోని ఉగ్రవాదులపై విరుచుకుపడుతోంది. గాజాపై కురిపిస్తోన్న బాంబుల వర్షంతో భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి. వేలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇటీవల హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో పరిస్థితులు మరింత తీవ్రంగా మారాయి

## బీఎస్ఎన్ఎల్ బంపరాఫర్.. జియో, ఎయిర్‌టెల్‌కు చుక్కలే..




న్యూఢిల్లీ: జూలైలో ప్రముఖ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ప్లాన్ల ధరలను అమాంతం పెంచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జియోపై పెద్ద ఎత్తున మీమ్స్, ట్రోల్స్ వెల్లువెత్తాయి. అంబానీ తన కుమారుడి వివాహ ఖర్చంతా తమ నెత్తిపై వేస్తే ఎలాగని యూజర్లు మొత్తుకున్నారు. ఇక జియో బాటలోనే ఎయిర్?టెల్, వొడాఫోన్ ఐడియా కూడా టారిఫ్ ధరలు పెంచేశాయి. దీంతో జనాలంతా బీఎస్ఎన్ఎలే బెటర్ అనుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోర్ట్ ఆప్షన్ ఎంచుకుని దేశవ్యాప్తంగా 2.75 మిలియన్ల మంది బీఎస్ఎన్ఎల్?కు మారిపోయారు. మంచి తరుణం మించిన దొరకదనుకున్న బీఎస్ఎన్ఎల్ మరింత మంది యూజర్లను ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అతి తక్కువ ధరలకే రిచార్జ్ ప్లాన్లను అందిస్తూ జియో, ఎయిర్‌టెల్, వీఐ వంటి సంస్థలకు చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం రూ.100 కంటే తక్కువ ధరతో అనేక రీచార్జ్ ఆప్షన్స్‌ను బీఎస్ఎన్ఎల్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశ వ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది వినియోగదారులకు అతి తక్కువ ధరలకు లాంగ్ వేలిడిటీని అందిస్తోంది. వాస్తవానికి ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోలిస్తే బీఎస్ఎన్ఎల్‌కు వినియోగదారులు చాలా తక్కువ మంది ఉన్నారు. అయినా కూడా బీఎస్ఎన్ఎల్ ఏమాత్రం తగ్గడం లేదు. షార్ట్ టర్మ్ నుంచి అధిక ధరల ఆప్షన్స్‌ను అందిస్తూ ప్రైవేటు సంస్థలతో పోటీ పడుతూనే ఉంది. కేవలం రూ.91 తో రీచార్జ్ చేయించుకుంటే చాలు 90 రోజుల పాటు వేలిడిటీ వచ్చేస్తుంది. ఇది వాస్తవానికి బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న బంపర్ ఆఫర్ అనే చెప్పాలి. ఇంత తక్కువ ధరకు 90 రోజుల వ్యాలిడిటీని ఏ సంస్థ కూడా అందించడం లేదు. దీంతో ఈ రూ.91 ప్లాన్ ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ కాలం పాటు తమ సిమ్‌ను యాక్టివ్‌గా ఉంచాలనుకునే వినియోగదారులు ఈ ప్లాన్ పట్ల బాగా ఆకర్షితులవుతున్నారు. ఇది మాత్రమే కాకుండా నిమిషానికి 15 పైసలకే వాయిస్ కాల్స్, ఒక పైసాకే ఒక ఎంబీ డేటా, 25 పైసలకే ఎస్ఎమ్మెస్ వంటివి బీఎస్ఎన్ఎల్ ఆఫర్ చేస్తోంది. కాల్స్ మాత్రమే లేదంటే డేటా లేదంటే ఎస్ఎమ్మెస్ కోసం టాక్ టైమ్ వోచర్ లేదా డేటా వోచర్‌ను విడివిడిగా కొనుగోలు చేయాలి. ఇవి చాలా సరసమైన ధరలకు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక తాజాగా107 రూపాయల ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్?ను సైతం బీఎస్ఎన్ఎల్ అందుబాటులోకి తీసుకొచ్చింది. 107 రూపాయలతో రీఛార్జ్ చేసుకుంటే 35 రోజుల వేలిడిటీతో 3జీబీ 4జీ డేటాతో పాటు రోజుకు 200 నిమిషాల వాయిస్ కాల్స్ ఫ్రీగా చేసుకోవచ్చు.

# వారి మధ్య పోలిక కరెక్టే!



ఎస్కోబార్‌కు, జగన్‌కు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. సౌత్ అమెరికాలో కొలంబియా దేశం డ్రగ్స్‌కు చాలా ప్రసిద్ధి. అక్కడ పేద కుటుంబంలో జన్మించిన ఎస్కోబార్ తిరుగులేని మాఫియా డాన్‌గా ఎదిగాడు. మెడలిన్ అనే ప్రాంతంలో తన నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడు. మాదకద్రవ్యాల ముఠాకు నాయకత్వం వహించాడు. ఆ రోజుల్లోనే కొన్ని లక్షల కోట్లు సంపాదించాడు. ఈ క్రమంలో పెద్ద నేరసామ్రాజ్యాన్నే స్థాపించాడు. ఈ క్రమంలో ఎవరైనా ఎదురు తిరిగితే చంపేసేవాడు. పోలీసు అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకుని, మాటవినని వారిని భయభ్రాంతులకు గురిచేసేవాడు. కొలంబియాలో ఉన్న అన్ని వ్యవస్థలపై అతడు పెత్తనం చేశాడు. ఎస్కోబార్‌లో ఉన్న అన్ని లక్షణాలను జగన్ రెడ్డి పుణికి పుచ్చుకున్నారు. అందువల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ రెడ్డిని ఫ్యాబ్లో ఎస్కోబార్‌తో సరిపోల్చడం సరి అయినదని చెప్పవచ్చు. ఒకానొక దశలో కొకైన్ కింగ్ ఎస్కో బార్‌కు లెక్కపెట్టలేనంతంగా డబ్బు వచ్చిపడేది. వాటిని లెక్కించేందుకు పెద్దపెద్ద మెషిన్లు తెచ్చేవారు. డజన్ల కొద్దీ మనుషులను పెట్టేవాడు. వారికి జీతభత్యాలు కొన్ని లక్షలు చెల్లించేవాడు. 70, 80 దశకాల్లో సుమారు రెండు దశాబ్దాల పాటు అతడి హవా కొనసాగింది. ఈ విషయంలో కూడా జగన్ రెడ్డికి పోలిక ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దాదాపు 4 లక్షల కోట్లు అక్రమం గా సంపాదించారు. ఎస్కోబార్‌కు చిన్నతనంలో పేదరికం కారణంగా డబ్బుపై విపరీతమైన ఆశ పెరిగింది. 2004కు ముందు వైఎస్ కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి హైదరాబాద్ లో ఇల్లు అమ్మకానికి పెట్టారు. వైఎస్ కుటుంబం పేదరికంలో లేకపోయినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత డబ్బు అవసరమైంది. అది చూసిన జగన్ రెడ్డి.. బాగా డబ్బు సంపాదించాలనే ఆశ కలిగింది. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్ రెడ్డి స్థాపించిన నేర సామ్రా జ్యాన్ని పదింతలు విస్తరించారు. 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు చేతులతో ఎడాపెడా సంపాదించేశారు. ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడూ చేయని విధంగా అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారు.

### అవధులు మీరిన సంపాదన..

అధికారం చేపట్టిన 2019-24 మధ్య కూడా డబ్బు సంపాదన పైనే జగన్ రెడ్డి ప్రధానంగా దృష్టి పెట్టారు. ఇసుక, మద్యం, ఖనిజ సంపద దోపిడీ ద్వారా వేల కోట్లు సంపాదించారు. అక్రమ వ్యాపారం ఒక స్థాయికి వచ్చిన తర్వాత ఎస్కో బార్‌ను కట్టడి చేయాలని అక్కడి ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేసింది. తన నేరస్వభావంతో వాటిని ఎదుర్కొన్నాడు. తనను ఎవరు టార్గెట్ చేశారో వారిని వేధించేవాడు. దేశ అధ్యక్ష స్థానానికి పోటీ పడే అభ్యర్థులను సైతం హత్య చేయించాడు. న్యాయవ్యవస్థను పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకునే వాడు. తనకు వ్యతిరేకంగా తీర్పులు వస్తే జడ్జీలను, ప్రాసిక్యూటర్లను బెదిరించేవాడు. ఆ దేశ సుప్రీంకోర్టును ధ్వంసం చేయడానికి పథక రచన చేశాడు. అందుకోసం తీవ్రవాదులకు డబ్బులు, ఆయు ధాలు, హెలికాప్టర్లు ఇచ్చి మరీ కాల్పులు జరిపించాడు. భయోత్పాతం సృష్టించాడు.

### న్యాయవ్యవస్థను భయపెట్టారు!

అదే పద్ధతిలో న్యాయవ్యవస్థను పరోక్షంగా ప్రభా వితం చేయడానికి, భయపెట్టడానికి జగన్ రెడ్డి కూడా కుట్ర పన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులను హైకోర్టు న్యాయమూర్తులపై ఉసిగొల్పారు. న్యాయమూర్తుల వ్యక్తిగత ప్రతిష్టలను హననం చేశారు. చివరకు సీబీఐ అధికారులను కూడా వదిలిపెట్టలేదు. వివేకానందరెడ్డి హత్య కేసు విచారిస్తున్న రామ్ సింగ్‌పై సైతం కేసు పెట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎల్వీ సుబ్రహ్మణ్యంను సైతం మానసిక క్షోభకు గురిచేసి బయటకు పంపారు. అమెరికా ఒత్తిడితో ఎస్కోబార్‌పై మిలటరీ ఆపరేషన్ చేశారు. అరెస్ట్ చేసిన తర్వాత కూడా ప్రత్యేక జైలు నిర్మించుకుంటానని చెప్పడంతో కొలం బియా ప్రభుత్వం సైతం ఒప్పుకుంది. సొంత జైలులో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నా డు. అక్కడి నుంచి కూడా తప్పించుకున్నాడు. దీంతో కొలంబియా పోలీసులు పట్టుకుని 1993లో కాల్చి చంపేశారు. అక్రమాస్తుల వ్యవహారంలో జగన్‌రెడ్డిపై 11 సీబీఐ కేసులు, 6 ఈడీ కేసులు ఉన్నాయి. ఆయా కేసుల్లో ఏ-1 గా ఉండి, 16 నెలలు జైలు జీవితం గడిపారు. జైలులో కూడా సర్వభోగాలు అనుభవిస్తూ తన ఆర్థిక, నేర సామ్రాజ్యాన్ని విస్తరింపజేశారు.

### పోలీసులను ఉసిగొల్పి వేలాది కేసులు..

ఐదేళ్ల వైసీపీ పాలనలో శాంతి భద్రతలు అదుపు తప్పాయి. హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు, గంజాయి, డ్రగ్స్ సరఫరా నిత్యకృత్యమయ్యాయి. ప్రతిపక్షాలను అణగదొక్కారు. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రిపై 17 అక్రమ కేసులు నమోదు చేశారు. చివరకు జైలుకు కూడా పంపి పైశాచికానందం పొందా రు. జగన్ పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు. ఎస్సీలపై 10,377 నేరాలు, మహిళలపై 89,875 నేరాలు జరిగాయి. 700 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారు. పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని వేలాది తప్పుడు కేసులు పెట్టారు. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరినీ వేధించారు. సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజును పోలీస్ స్టేషన్‌లోనే చావబాదారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను వేధించి చనిపోయేలా చేశారు. సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కుట్రకు పథక రచన చేశారు.

### వ్యవస్థల నియంత్రణలో నంబర్ వన్!

అన్ని వ్యవస్థలను బెదిరించడం, భయపెట్టడం ద్వారా నియంత్రణలోకి తెచ్చుకోవడంలో పోలికలు ఉన్నాయి. ధనవంతుల వద్ద డబ్బు కొట్టేసి పేదవారికి పంచే రాబిన్ హుడ్ ఇమేజ్ ఎస్కోబార్‌కు ఉండేది. పేదల కోసం ఎస్కోబార్ డబ్బులు వెదజల్లేవాడు. జగన్ రెడ్డి కూడా పేదల కోసం ఉచితాలు అని కొన్ని పథకాలు ప్రవేశపెట్టారు. ప్రజల డబ్బును ఆయాచితంగా దోచిపెట్టారు. అభివృద్ధిని గాలికి వదిలేశారు. ఇసుక, మద్యం, వివిధ కాంట్రాక్ట్‌లు అన్ని, తాను తన చుట్టూ ఉన్నవారు మాత్రమే చేసుకుంటూ రెండు చేతులా యథేచ్ఛగా దోపిడీ చేశారు. ఎస్కోబార్ కూడా అంతే. పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తున్నప్పుడు ఎస్కోబార్ చేస్తున్నటువంటి దాష్టీకాలు చూసి ఆ దేశ పార్లమెంట్ అతడిని అనర్హుడిగా ప్రకటించింది. జగన్ రెడ్డి అంతకంటే ఎక్కువ నేరాలు-ఘోరాలు చేశారు. కానీ అతడిని అనర్హుడిగా ప్రకటించలేదు. పైగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదు. ఎస్కోబార్‌కు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలు పెద్దపోరాటమే చేశారు. జగన్ రెడ్డిని కూడా తాజా ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు. ఎస్కోబార్‌కు జగన్ రెడ్డికి పోలికలు ఉన్నా యని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# క్రీమీలేయర్ కావాలని ఎవరడిగారు



న్యాయ శాస్త్ర నిబంధన. ఈ నిబంధన ప్రకారమే కోర్టులలో విచారణ సాగాలి, తీర్పులు ఇవ్వాలి అంటూ.. సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని ఆర్డర్14 నిర్దేశిస్తున్నది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవీందర్ సింగ్ అనే కేసు సుప్రీంకోర్టు ముందు విచారణకు వచ్చింది. వివాదిత అంశం ఎస్సీ కులాల వర్గీకరణ కోసం మాత్రమే. వర్గీకరణ చేయడానికి అనుమతించాలంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తే, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని వైరి పక్షం వారు వాదించారు. ఇరువురి వాదనలో ఏది సమంజసమో మాత్రమే సుప్రీంకోర్టు తేల్చిచెప్తే సరిపోయేది.

ఎస్సీ వర్గంలోని వివిధ కులాల మధ్యన సైతం అంతరాలు ఉన్నాయని, అభివృద్ధిలో తేడాలు ఉన్నాయని చెబుతూ క్రీమీలేయర్‌ను ముందుకు తీసుకొచ్చారు. ఎస్సీ కులాల మధ్య అంతరాలు లేవని ఎవరూ వాదించడం లేదు. ఆ చేదు వాస్తవాన్ని అంబేద్కర్ సైతం అంగీకరించారు. వారందరూ అంటరానివారుగా బతికినా.. వారి మధ్యన సైతం ఎన్నో అంతరాలు ఉన్నాయని, వివక్ష సైతం ఉన్నదని ఆయన ఆనాడే గుర్తించాడు. అయితే ఈ అంతరాలను పుట్టించి, అమలు పరిచిన పాపం ఎవరిదనే మౌలిక ప్రశ్నను ఆయన వేశారు. ఈ నెల ఒకటిన కీలక తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు, రాష్ట్రాల వారీగా ఎస్సీ కులాల వర్గీకరణకు అనుమతినిచ్చింది. ఊహించిన విధంగానే, సుప్రీం తీర్పు భిన్న స్పందనలకి దారితీసింది. ముప్పై సంవత్సరాలుగా నానుతున్న ఒక సమస్యకు పరిష్కారం లభించిందని కొందరు స్వాగతిస్తే, ఈ సమస్యను పరిష్కరించడం తక్కువ, కొత్త సమస్యలకు తెర తీయడం ఎక్కువ జరిగిందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన సామాజిక న్యాయ సూత్రాలను నిర్వీర్యపరచాలని చూస్తున్న స్వార్థపరశక్తులకు ఊతమిచ్చే విధంగా తీర్పులోని అంశాలున్నాయనేది సామాజిక న్యాయ ఉద్యమకారుల ఆవేదన.

### వర్గీకరణ సమంజసమంటూనే..

వ్యాజ్యంలోఇరుపక్షాలు లేవనెత్తినఅంశాలపైననే తీర్పుని వ్వాలనేది కానీ వర్గీకరణే సమంజసమని గౌరవ కోర్టు తీర్పునిస్తూనే ఆశ్చర్యకరంగా.. అంతటితో ఆగిపోకుండా, ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో క్రీమీలేయర్ నిబంధనను సైతం అమలుపరచాలంటూ తీర్పునిచ్చారు. దీంతో అవాంఛనీయ వివాదాలకు తెరతీసినట్టు అయింది. వర్గీకరణ కావాలని కోరుతున్న వారు వివిధ కులాల మధ్య అంతరాలు ఉన్నవి కాబట్టి ఏకరూప వర్గాన్ని వివిధ తరగతులుగా విభజించి, సదరు తరగతుల వాటాను నిర్ణయించి, సమన్యాయం అందించాలని కోరారు తప్ప.. మాకు లేదా ఎదుటిపక్షం వారికి క్రీమీలేయర్ విధించండి అంటూ ఎవరూ కోరలేదు. అసలు క్రీమీలేయర్ అంశాన్ని తీర్పులో ప్రస్తావించే వరకు సైతం.. న్యాయ ప్రక్రియలో భాగస్వాములైన వారికి కనీసపు దానిపై ఎరుక లేదు.

### క్రీమీలేయర్ నిబంధన రాజ్యాంగ విరుద్ధం!

కనీసం ఈ అంశంలో న్యాయం చేయడం కోసం క్రీమీలేయర్‌ను సైతం మేము పరిశీలిస్తున్నామని జడ్జీలు చెప్పి ఉంటే.. హాజరైన న్యాయవాదులు తమ వాదనలు సమర్పించి ఉంటే అది కొంతమేరకు సమంజసమై ఉండేది. ఎవరూ కోరనిది, ఎవరూ వాదించనిది తీర్పులో చోటు చేసుకోవడమనేది ఏ రకంగానూ సమంజసం కాదు, న్యాయబద్ధమూ కాదు. న్యాయ శాస్త్ర పరిభాషలో ఇలాంటి ఆదేశాలను infructuous అంటారు. దాని అర్థం అమలుచేయ వీలులేనివి. తమ ఒక్క మాటే శాసనంగా చలామణి అవుతుందని గౌరవ న్యాయమూర్తులు గుర్తించి ఉండాల్సింది. ప్రస్తుతం ఓబీసీ వర్గాలకు అమలవుతున్న క్రీమీలేయర్ నిబంధన సైతం రాజ్యాంగ విరుద్ధమే. రాజ్యాంగంలో కానీ, మండల్ కమిషన్ సిఫారసుల్లో కానీ క్రీమీలేయర్ ప్రస్తావనే లేదు. ఇంద్ర సాహ్నీ కేసులో ఇవ్వబడిన తీర్పు కారణంగా ఈ క్రీమీలేయర్ విధానం ముందుకు వచ్చింది. క్రీమీలేయర్ కారణంగా ఇప్పటికే ఓబీసీ వర్గాలు చాలా నష్టపోతున్నాయి. 60 శాతం వరకు జనాభా ఉన్న ఓబీసీ వర్గాలకు 27% రిజర్వేషన్లు నిర్ణయించినా.. నేటి వరకు సగటున ఓబీసీలకు దక్కింది 8 శాతం మాత్రమే. మండల్ కమిషన్ అమలై 30 ఏళ్లు దాటాక, ఇంకా ఇంత తక్కువ ఓబీసీ ప్రాతినిధ్యం ఏమిటని ప్రశ్నిస్తే.. నాట్ ఫౌండ్ సూట బుల్ అనే సాకుని అధికార వర్గాలు ముందుకు తీసుకొస్తున్నాయి. క్రీమీ లేయర్, నాట్ ఫౌండ్ సూటబుల్ అనేవి నేటి కాలపు పురుష సూక్తంగా పనిచేసి.. ఆధునిక మనువ్యవస్థను కాపాడుతున్నాయి.

### కుల నిర్మూలన పరిష్కారమంటూ..

ఎస్సీ వర్గంలోని వివిధ కులాల మధ్యన సైతం అంత రాలు ఉన్నాయని, అభివృద్ధిలో తేడాలు ఉన్నాయని తెలుపుతూ క్రీమీలేయర్‌ను ముందుకు తీసుకొచ్చారు. ఎస్సీ కులాల మధ్య అంతరాలు లేవని ఎవరూ వాదిం చడం లేదు. ఆ చేదు వాస్తవాన్ని అంబేద్కర్ సైతం అంగీకరించారు. మహారాష్ట్రలోని మహర్, మాంగ్, చంభార్, ధోర్ కులాల వారందరూ అంటరానివారుగా బతికినా.. వారి మధ్యన సైతం ఎన్నో అంతరాలు ఉన్నా యని, వివక్ష సైతం ఉన్నదని ఆయన ఆనాడే గుర్తించారు. అయితే ఈ అంతరాలను పుట్టించి, అమలు పరిచిన పాపం ఎవరిదనే మౌలిక ప్రశ్న ఆయన వేశాడు. అగ్రవర్ణాలు సృష్టించిన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ఈ అంతరాలకు పునాది అంటూ ఆయనే తన పరిశోధనలో తేల్చి చెప్పాడు. అంబేద్కర్ ఒక గొప్ప సామాజిక శాస్త్రవేత్త. ఆయన పరిశోధించి తేల్చిన అంశాలను ఎవరైనా పరిశీలించి నిగ్గు తేల్చవచ్చు. కొందరు తమ స్వార్థం కోసం సృష్టించిన అమానవీయ, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థయే ఈ అంతరాలన్నిటికీ కారణమని తేల్చి చెప్పిన ఆయన.. కుల నిర్మూలనే ఈ జబ్బుకు పరిష్కారం అని రోగనిర్ధారణ సైతం చేశారు. ఆయన పరిశోధనా గ్రంథం ‘కుల నిర్మూలన’ (అన్నిహిలేషన్ ఆఫ్ క్యాస్ట్) నేటి మన సమస్యలకు ప్రిస్క్రిప్షన్ అందిస్తుంది. రాజ్యాంగ నిర్మాత ఆశించిన కుల నిర్మూలన వైపు నిర్మాణాత్మకంగా అడుగులువేయండి అం టూ అధికార వర్గాలను ఆదేశించాల్సిన చోట.. సామాజిక న్యాయ విరుద్ధ క్రీమీలేయర్ ప్రస్తావన తీసుకురావడం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతమే. గౌరవ న్యాయమూర్తులు సుమోటోగా సమీక్ష నిర్వ హించి, అవాంఛిత అంశాలను తీర్పు నుండి తొలగించి, న్యాయాన్ని నిలబెట్టాలని.. సామాజిక న్యాయ ఉద్యమకారులు కోరుతున్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ గెంటివేతేనా!

ప్రభుత్వాలు తమ అవసరాల కోసం తక్కువ వేతనాలకు లభించే మానవ వనరులను వాడుకుని తర్వాత వారిని వదిలేయడం ఈ మధ్య కాలంలో పరిపాటిగా మారింది. ఇందుకు ఉదాహరణ గత కొద్ది రోజులుగా వివిధ ప్రభుత్వ కళాశాలలో, గురుకుల విద్యా సంస్థల్లో శాశ్వత నియామకాలను చేస్తూ కొత్త జూనియర్, డిగ్రీ లెక్చరర్‌లను తీసుకుంటున్నాయి. దీంతో ఇప్పటి వరకు అక్కడ ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న గెస్ట్, హవర్లీ బేసిక్ లెక్చరర్‌లు, ఇతర ఉద్యోగులు వేల సంఖ్యల్లో రోడ్డు మీద పడుతున్నారు. గురుకుల విద్య సంస్థలలోని మొత్తం ఉద్యోగాల సంఖ్యకు అనుగుణంగా పర్మినెంట్ వారిని తీసుకోవడంతో గత ఎనిమిది సంవత్సరాలుగా అక్కడే పనిచేస్తూ, దానినే జీవనాధారంగా చేసుకున్న సుమారు మూడు వేల మంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. నిజానికి గురుకుల విద్యాసంస్థలు ప్రారంభమైన నాటి నుండి అరకొరగా ఉన్న రెగ్యులర్ సిబ్బందితో వీరు పోటీ పడి విద్యాసంస్థల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేశారు. అన్నింటికంటే దారుణమైన విషయం ఇన్నేళ్లు అక్కడ పని చేసినందుకుగాను కనీసం సర్వీస్ సర్టిఫికెట్ అడిగితే కూడా ఇవ్వకపోవడం అత్యంత శోచనీయం. ప్రభుత్వాలే గెస్ట్ లెక్చరర్లను వాడుకుని ఇప్పుడు మధ్యలో వదిలేస్తే వారికి దిక్కెవరు? రాష్ట్ర ప్రభుత్వం వివిధ జూనియర్, డిగ్రీ, గురుకుల విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సుమారు ఐదువేల మంది గెస్ట్ ఫ్యాకల్టీని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి.

ఉన్నపళాన టెర్మినేట్ చేస్తే...

రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పదేళ్లుగా 1654 మంది గెస్ట్ ఫ్యాకల్టీ (అతిథి అధ్యాపకులు) విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 153 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ సుమారు 1300 మంది గెస్ట్ అధ్యాపకులు పని చేస్తున్నారు. ప్రభుత్వం వీరందరి సర్వీస్‌ను ఈ అకడమిక్ ఇయర్ రెన్యువల్ చేయకుండా నాన్చివేత ధోరణిని అవలంబిస్తోంది. జూనియర్ లెక్చరర్‌లకు కేవలం ఒక్క నెలకు మాత్రమే రెన్యువెల్ ఇచ్చి చేతులు దులుపుకుంది. వీరే కాకుండా రాష్ట్రంలోని వివిధ రకాల గురుకుల విద్యా సంస్థలన్నింటిలో కలిపి సుమారు మూడు వేల మంది గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. ఈ సంస్థలలో పనిచేస్తున్న వారందరిని ఉన్నపళంగా రాష్ట్ర ప్రభుత్వం టెర్మినేట్ ఉత్తర్వులు జారీ చేసి ఇంటికి పంపించేస్తుండటం బాధాకరం.

పదేళ్ల బోధనకు ఫలితం ఇదా?

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాభివృద్ధికై అనేక రకాల రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను స్థాపించడం జరిగింది. అంతకు ముందు రాష్ట్రంలో కేవలం 298 రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కలవు. నేడు వాటి సంఖ్య 1002కు చేరుకుంది. వీటన్నింటి సంఖ్యను దశల వారీగా పెంచుతూ, కొత్తగా ప్రారంభించిన వాటిలో ముందుగా పర్మినెంట్ ఉద్యోగులను నియామకం చేయాలి. కానీ అలా చేయ కుండా ఆనాటి ప్రభుత్వ పరిస్థితులకు అనుగుణంగా కాంట్రాక్టు, గెస్ట్ పద్ధతిన టీచర్‌లను, లెక్చరర్‌లను తీసుకుని నిర్వహించుకుంటూ రావడం జరిగింది. ఇందులో కాంట్రాక్టు పద్ధతి న నియామకమైన కొద్దిమందిని గతంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రెగ్యులర్ చేయడం జరిగింది. అలా రెగ్యులర్ అయిన వారి సంఖ్య వందల్లో ఉంటుంది. ఇక వారి కంటే రెండు, మూడింతల ఎక్కువ సంఖ్యలో గెస్ట్ ఫ్యాకల్టీనే ఈ సంస్థలలో పని చేస్తున్నారు.

సర్వీస్ సర్టిఫికెట్ కూడా ఇవ్వకుండా...

గతంలో ఈ సంస్థలకు సంబంధించిన పర్మినెంట్ ఉద్యోగ నోటిఫికేషన్‌లు 2017, 19లలో ప్రభు త్వం జారీ చేసింది. ఉద్యోగ పరీక్షల నిర్వహణ అనంతరం రెగ్యులర్ సిబ్బందిని అక్కడ నియమించారు. అయితే అప్పటికే ఆ స్థానాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, గెస్ట్ సిబ్బందిని ఇతర విద్యా సంస్థలకు సర్దుబాటు చేయడం వలన అప్పుడు ఎలాంటి సమస్య తలెత్తలేదు. ఇప్పుడు మాత్రం గురుకుల విద్య సంస్థలలోని మొత్తం ఉద్యోగాల సంఖ్యకు అనుగుణంగా పర్మినెంట్ వారిని తీసుకోవడంతో గత ఎనిమిదేళ్లుగా అక్కడే పని చేస్తూ, దానినే జీవనాధారంగా చేసుకున్న సుమారు మూడు వేల మంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. నిజానికి గురుకుల విద్యా సంస్థలు ప్రారంభమైన నాటి నుండి అరకొరగా ఉన్న రెగ్యులర్ సిబ్బందితో వీరు పోటీపడి విద్యా సంస్థల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేశారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలతో పాటు, అత్యు న్నత సంస్థలు అయిన ఐఐటీ, నీట్, ట్రిపుల్ ఐటీ, మెడికల్ రంగాల్లో సీట్లు సాధించేలా తీర్చిదిద్దడంలో వారి పాత్ర అమోఘం. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని తామై చూసుకున్నారు. జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. అన్నింటి కంటే దారుణమైన విష యం ఇన్నేళ్లు అక్కడ పని చేసినందుకుగాను కనీసం సర్వీస్ సర్టిఫికెట్ అడిగితే కూడా ఇవ్వకపోవడం అత్యంత శోచనీయం.

ప్రభుత్వాలే వాడుకుని వదిలేస్తే దిక్కేది?

ఒకప్పుడు శ్రమదోపిడి అజ్ఞానం, అమాయకత్వాలను ఆసరాగా తీసుకుని కొనసాగించేవారు. కానీ ప్రస్తుతం అన్నీ తెలిసి కూడా యువత ఈ ఉచ్చు లోకి లాగబడుతున్నారు. దీనికి ప్రధాన కారణం నిరుద్యోగ సమస్య, పేదరికం, శాశ్వత ఉద్యోగ నోటిఫికేషన్‌లు సకాలంలో రాకపోవడం వంటివి వారిని దిక్కుతోచని స్థితిలో నెట్టివేస్తున్నాయి. ఎటూ పాలుపోకుండా చివరికి ఈ తాత్కాలిక ఉద్యోగాల వైపు రావడం, వాటిల్లో జాయిన్ కావడం జరిగింది. జరుగుతోంది. అయితే ఇప్పుడు కొత్తగా ప్రభుత్వాలే వాడుకుని వదిలేస్తే వారికి దిక్కెవరు? భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలే శ్రమ దోపిడీ కొనసాగిస్తే ఇక వారిని కాపాడేదెవరు?

సర్వీస్ రెన్యువల్ చేయాల్సిందే!

గత ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిం ది. అంతేగాకుండా వారి జీతం సైతం 42,000 వరకు పెంచుతామని పేర్కొంది. గెస్ట్ ఫ్యాకల్టీకి అవసరమైతే ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ కూడా ఇచ్చారు. కానీ ఆచరణలో మాత్రం అది ఎక్కడా కనబడటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ జూనియర్, డిగ్రీ, గురుకుల విద్యా సంస్థలలో పనిచేస్తున్న సుమారు ఐదువేల మంది గెస్ట్ ఫ్యాకల్టీని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి. వారందరిని అవసరం ఉన్నచోట నియామకం చేస్తూ వారి సర్వీస్‌లను రెన్యువల్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి, వారి ప్రభుత్వంపైన ఉంది.

